

## రంజాన్ వేళలు

ఇఫ్తార్
సా॥ 06 : 38
సహర్
ఉ॥ 04 : 54

## నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సమావేశాన్ని జయప్రదం చేయాలి

- మూడు నెలల్లో నియోజకవర్గానికి రూ.200 కోట్లు నిధుల మంజూరు
- అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం
- మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



2లో...


# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి


శనివారం 30, మార్చి 2024 16 పేజీలు




# బోనస్ బోగసేనా..?

వివరాలు 2లో..

- ధాన్యానికి మద్దతు ధరపై రూ.500 బోనస్ అంటూ ఎన్నికల వేళ హామీలు
- అధికారంలోకి వచ్చాక 'చేయి'చ్చిన సర్కారు
- ఇప్పటివరకు కార్యచరణ ప్రకటించని ప్రభుత్వం
- వరి కోతలు ప్రారంభమైన వేల హామీలు అమలు చేయాలని రైతులు, రైతు సంఘాలు డిమాండ్



**నల్లగొండ అర్బన్ ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరి ప్రస్తుతం ఉన్న మద్దతు ధరపై క్వింటాకు గ్రేడ్ ఎ.కు రూ. 2183, కామన్ గ్రేడ్‌కు రూ. 2203లకు బోనస్‌గా రూ. 500 ఇస్తామని రైతులకు హామీ ఇచ్చింది. ఎన్నికల మ్యానిఫెస్టోలో కూడా చేర్చింది. అధికారం వచ్చిన వంద రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు దాటినా వరికి బోనస్ పై ఉలుకు పలుకు లేదు. జిల్లాలో ముమ్మరంగా వరి కోతలు ప్రారంభమయ్యాయి. ఇప్పటి వరకు ప్రభుత్వ దాననయం కొనుగోళ్ళు, బోనస్ ధరపై ఎటువంటి కార్యాచరణ ప్రకటటించలేదు. రైతు బందు విషయంలో పిల్లి మొగ్గలు వేస్తున్న ప్రభుత్వం, బోనస్ పై కూడా మంత్రులు తలో విదంగా మాట్లాడుతూ గందరగోళానికి తెరలేపుతారేమోనని అనుమానాలను రైతులు వ్యక్తం చేస్తున్నారు.



# అవినీతికి కేరాఫ్

## తిరుమలగిరి మునిసిపాలిటీ..!

తిరుమలగిరి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి ఎక్కడ?


**తిరుమలగిరి, ప్రభాతవార్త:** తిరుమలగిరి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అదికారి లేకపోవడం వలన మున్సిపల్‌లో నిర్మిస్తున్న ఇండ్ల నిర్మాణాలు విచ్చలవిగిడా నిర్మాణాలు జరుగుతున్నాయని నిర్మాణం చేసే వారి వ్ద నుండి అదికారులు పెద్ద మొత్తములో ముడుపులు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇస్తున్నారని తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు తిరుమలగిరి మున్సిపాలిటీలో పనిచేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారి అతని వద్ద ఒక అసిస్టెంట్ను పెట్టుకొని అతనితోనే ఎవరు నడిపిస్తూ భేరసారాలు చేస్తున్నారని ఆఫీసుకు ఏ ఒక్కనాడు రాకుండా జిల్లా కార్యాలయంలో ఉంటూ చక్రం తిప్పుతూ అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ లే అవుటు లేని వెంచర్లో కూడా అనుమతులు ఇస్తూ ఉన్నారని ఇలాంటి అదికారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. 2వ పేజీలో...


- కోర్టు భూములలో అనుమతులు ఇస్తున్న అధికారులు
- ఇలాంటి భవనాలకు ఇంటి నెంబర్లు ఎలా..?
- సామాన్యుని ఇబ్బంది పెడుతున్న మున్సిపల్ అధికారులు

మదనపడుతున్న క్యాడర్

అదును చూసి దెబ్బకొట్టేందుకు కాంగ్రెస్ ప్లాన్

# మౌనం వీడని నేతలు





**భువనగిరి, ప్రభాతవార్త :** లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల గడువు సమీపిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లాలో కీలక నేతలు మౌనం వహిస్తున్నారు. ఇప్పటికే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. సీపీయం అభ్యర్థి ఎం.డీ.జహంగీర్ నియోజకవర్గం పరిధిలోని ముఖ్య నేతలను కలిసే ప్రయత్నం ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా రోజుకో ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతుండడంతో క్షేత్రస్థాయిలోనే పార్టీ క్యాడర్ తీవ్ర గందరగోళానికి గురవుతున్నారు. ఇటువంటి తరుణంలో పార్టీ క్యాడర్‌కు భరోసా కల్పించాల్సిన కీలక నేతలందరూ ఇంకా మౌనం వీడడం లేదు. ఇటీవలనే బీఆర్ఎస్ పార్టీ నుంచి క్యామ మల్లేష్‌ను అభ్యర్థిగా ప్రకటించారు.

2వ పేజీలో...

# బోనస్ బోగసేనా..

మొదటి పేజీ తరువాయి

రైతులకు ఇచ్చిన ప్రధాన హామీలు రైతు భరోసా (పెట్టుబడి సాయం ఎకరానికి రూ. 15వేలు) రుణమాఫీ (రూ. 2లక్షలు), ధాన్యానికి బోనస్ నీటి మీద రాతలుగా మిగిలిపోతాయా అన్న ప్రశ్నలు అన్నదాత మదిలో మెదలవుతున్నాయి. రుణమాఫీలాగా కుంటిసాకులు వెతకకుండా వరిధాన్యాన్ని కొనుగోళ్ళు చేసి రూ.500 బోనస్‌పై స్పష్టమైన కార్యచరణ ప్రకటటించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు.

**వానాకాలంలో....**

వానాకాలంలో జిల్లాలో 3,22,754 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్నికనీసం మద్దతు ధర చెల్లించి 245 కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం కొనుగోలు చేసింది. జిల్లా వ్యాప్తంగా 52,438 మంది రైతులు లబ్ది పొందారు. రూ. 711.03 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేశారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో 4,92,094 ఎకరాలలో పంటలు పండించడానికి వ్యవసాయ శాఖ ప్రణాళిక సిద్దం చేసింది. ఇందులో 46,8872 ఎకరాలలో వరి, 19778 ఎకరాలలో వేరుశనగ, 1067 ఎకరాలలో పెసర్లు, 945 ఎరాలలో మినువులు సాగు చేయుటకు ప్రనాళికలు వ్యవసాయ శాఖ సిద్ధం చేసింది. ఎస్ఎల్‌బిసి ఎమ్మార్పీ ద్వారా జిల్లాకు సాగునీరు అందడం, భూగర్భజలాలు పైకి రావడంతో పెద్ద ఎత్తున వరిపంటను సాగుచేశారు. ధాన్యం దిగుబడిని అంచనా వేసినా మాజీ సీఎం ప్రభుత్వం వాటి కొనుగోళ్ళకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా మార్చి నుంచే కసరత్తులు ప్రారంబభించింది. పీఏసీసీఎస్, మహిళా సంఘాల వంటి ఏజెన్సీలను అప్రమత్తం చేసింది. అదికారులకు దిశా నిర్దేశం చేసింది. ధాన్యం దిగుబడి ప్రారంభం కాగానే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా రైతుల కల్లాల వద్దకే వెళ్ళి కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నది. ధాన్యం గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి వారంలోపే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేసింది. ఇదంతా యుద్ధ ప్రాతిపదికన నిర్వహించారు. ప్రభుత్వం మారడంతో పరిస్థితి మళ్ళీ మొదటికొచ్చినట్లైంది రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఈ యాసంగిలో...**

వానాకాలంలో పెద్ద ఎత్తున వరి సాగుచేసిన రైతులు ఈ సారి పూర్తి స్థాయిలో సేద్యం చేయలేకపోయారు. డిసెంబర్ నెల మొదట్లోనే ఎస్ఎల్‌బిసి ఎమ్మార్పీ కాల్వ నీళ్ళు బంద్ అయ్యాయి. ఈ ప్రభావంతో రైతులు ధాన్యాన్ని పెద్దగా సాగు చేయలేదు. కాల్వల నీళ్ళు బంద్ కావడం క్రమక్రమంగా భూగర్భజలాలు అడుగంటుతుండడంతో సాగు చేసిన వరి పంటలకు నీళ్ళు సరిపోలేని దుస్థితి నెలకొంది. నీళ్ళు తక్కువ కావడంతో పంట దిగుబడిపై ప్రభావం చూపుతున్నది. జిల్లాలో చాలా ప్రాంతాలలో రైతులు వేసిన పంట ఎండిపోయి ఈ యాసంగిలో జిల్లాలో వరి ధాన్యం దిగుబడి గత సీజన్ కంటే తక్కువ వస్తుందని భావిస్తున్నారు.

**కష్టాల్లో రైతాంగం.....**

యాసంగిలో వరి సాగు చేసిన రైతులకు కష్టాలు ఎదురుకానున్నాయి. సాగునీరు సరిగ్గా లేకపోవడంతో పంట దిగుబడి గణనీయంగా తగ్గింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఉంది. ధాన్యాన్ని గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేయడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం రూ. 500 బోనస్ ధర ఇచ్చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. అందుకు అవసరమైన కార్యాచరణ వెంటనే ప్రారంభించాలని రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కేసీఆర్ ప్రభుత్వం మాదిరిగానే ధాన్యం కొనుగోలు చేసిన వారం రోజుల్లోనే ఖాతాల్లో బోనస్‌తో కూడిన డబ్బు జమ చేయాలని రైతులు కోరుతున్నారు.

**బోనస్ రూ. 500 ఇచ్చి ఆదుకోవాలి...ఎల్ శ్రీను, రైతు, కస్తాల**

రెండు ఎకరాల్లో వరి సాగుచేశా, ఫిబ్రవరి ఆఖరు నుంచి బోరు, బావుల్లో నీళ్ళు తగ్గుతూ వచ్చాయి. ఈ సారి వాతావరణం కూడా సరిగ్గా లేకపోవడం, నీళ్ళు రాకపోవడంతో దిగుబడి చాలా తక్కువగా వస్తుందనిపిస్తుంది. ఇక భారతమంతా ప్రభుత్వం పైనే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వరికి బోనస్ రూ. 500 ఇస్తే రైతులకు కొంత మేలు జరుగుతుంది. మాకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గత ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి.

## అవినీతి కేరాఫ్ తిరుమలగిరి మున్సిపాలిటీ..!

మొదటి పేజీ తరువాయి

తిరుమలగిరి మున్సిపాలిటీలోని చుట్టుపక్కల ఉన్న వెంచర్లు ఏ ఒక్క వెంచర్‌లో కూడా మున్సిపాలిటీ అనుమతులు లేకుండా ఈ వెంచర్లో ఇంటి నిర్మాణం చేయడం కోసం అనుమతులు ఇస్తూ ఇష్టానుసారంగా ఎవాంస్తులు అధికారులు తీరుపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ప్రజలు కోరుతున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ అధికారి అందుబాటులో లేకపోవడం వలన నిర్మాణాలు అక్రమంగా జరుగుతున్న ఏ ఒక్కరు కూడా వాటిపై చర్యలు తీసుకోవడం లేదని అక్రమంగా కట్టిన ఇంటి నిర్మాణాలకు నెంబర్లు ఎలా ఇస్తారని ప్రజలలో చర్చగా మారింది తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలోని మెయిన్ రోడ్డుపై ఉన్న కోర్టు కేసులో ఉన్న స్థలాలపై నిర్మాణాలు చేస్తున్న వారికి అక్రమంగా నిర్మాణాలను ఇస్తూ అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వీటిపై మున్సిపల్ సిబ్బంది నిర్మాణాలు జరగకుండా ఆపాలని ప్రజలు కోరుతున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీలోనే టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకొనివ అక్రమ కట్టడాలను తొలగించాలని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తిరుమలగిరి మున్సిపాలిటీ ప్రజలు అధికారులను కోరుతున్నారు. తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కోర్టులో ఉన్న భూములలో ఇంటి నిర్మాణానికి అనుమతి ఇస్తూ అధికారులు సోమ్ము చేసుకుంటున్నారని ప్రజలు వాపోతున్నారు. ఒక సామాన్యుడు ఇంటి నిర్మాణం కోసం వెళితే వేళ్ళల్లో ఆన్లైన్ పే చేసిన మళ్ళీ అధికారులకు ముడుపులు ఇవ్వక తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీలో తిరుమలగిరి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ఇటీవల వస్తున్న వార్తలపై అధికారులు స్పందించకపోవడం సూచినియమన్నారు.

మున్సిపల్ అధికారులు ప్రభుత్వ నియమ నిబంధనలను ఉత్లంగించి పెద్ద పెద్ద భవనాలకు అనుమతులు ఇస్తున్నారని అనాన్నరు. తిరుమలగిరి మున్సిపాలిటీలో గతంలో పెద్దల హస్తం, రాజకీయ నాయకుల పలుకబడి కలిగిన వారు ఎలాంటి అక్రమ కట్టడాలు కట్టినా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ ప్రజలు ఆరోపిస్తున్నారు. పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల వెంచర్లకు, ఇంటి నిర్మాణాలకు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ అక్రమాలకు పాల్పడుతున్న పట్టించుకునే వారే లేరన్నారు. ఒక్కొక్క చోట సెట్ బ్యాక్ లేకున్నా, ఇంటి నిర్మాణంలో అనుమతులు ఇస్తూ అడ్డు అదుపు లేకుండా , పార్కింగ్ లేకుండా నిర్మాణాలు చేస్తుంటే అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తురని మున్సిపాలిటీ ప్రజలు ప్రశ్నించారు.

మున్సిపాలిటీలో అనుమతులు ఒక రకంగా తీసుకొని నిర్మాణాలు మరో విధంగా చేస్తున్నారని అన్నారు. పేదోడు తనకున్న స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుంటుంటే అనుమతులు లేవని, ఇంటి నంబర్ లేదని హంగామా చేసి సామాన్లు తీసుకెళ్ళే మున్సిపల్ సిబ్బంది, పెద్దల పట్ల ఎందుకు మౌనవ్రతం పాటిస్తున్నారని అన్నారు. మున్సిపాలిటీ కేంద్రంలోని మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ విభాగంలో అక్రమాలు జరుగుతున్న వార్తలపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మౌనం వీడని నేతలు

మొదటి పేజీ తరువాయి

కాగా జిల్లా పరిధిలోని ముఖ్య నాయకులు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తరువాత మండల కేంద్రాల్లో సమీక్షా సమావేశాలు నిర్వహించకుండా కేవలం నియోజకవర్గం కేంద్రాల్లోనే సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు కొంత భరోసా కల్పించారు. ఈ సమావేశం నిర్వహించి మూడు మాసాలు గడిచిపోతున్నా క్షేత్రస్థాయిలోని కార్యకర్తలకు ధైర్యం కల్పించడానికి ముందుకు రాకపోవడంతో బీఆర్ఎస్ కార్యకర్తల్లో పరిస్థితి ముందు నుయ్యి ... వెనుక గొయ్యి ... అన్న చందంగా తయారైంది. ఇటీవల జిల్లాలో రాజకీయ సమీకరణాలు మారుతుండడంతో అదును చూసి దెబ్బ కొట్టేందుకు కాంగ్రెస్ నాయకులు పక్కా ప్రణాళిక రూపొందించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇప్పటికే బీఆర్ఎస్ చేతిలో ఉన్న మోత్కూరు, భువనగిరి, చౌటుప్పల్ మండలాల మున్సిపాలిటీలు కాంగ్రెస్ చేజిక్కించుకోగలిగింది. దీనికి తోడు ఇటీవల బీఆర్ఎస్‌కు చెందిన ముఖ్య నేతలు కొంతమంది కాంగ్రెస్‌లో చేరుతుండడంతో బీఆర్ఎస్ ముఖ్య నేతలు స్పందించడం లేదు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ముఖ్య నేతలు మౌనం విడనాడి కార్యకర్తలకు భరోసా కల్పించకపోతే క్షేత్రస్థాయిలోని కరుడు గట్టిన కార్యకర్తలు, నాయకులు, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోవడానికి వెనుకాడని పరిస్థితి గ్రామాల్లో కనిపిస్తుంది.

## నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సమావేశాన్ని జయప్రదం చేయాలి

**మూడు నెలల్లో నియోజకవర్గానికి రూ.200 కోట్లు నిధుల మంజూరు**

**అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాం**

**మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి**

**మఠంపల్లి మార్చి 29 ప్రభాతవార్త :** దేశంలోనే నల్లగొండ పార్లమెంట్ స్థానం అత్యధిక మెజార్టీ ఓట్లతో గెలవబోతున్నామని రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కు మార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మట్టపల్లిలో నేడు జరగనున్న నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గాల సన్నాహక సమావేశం పనులను పరిశీలించారు. సభాప్రాంగణం, హెలిపాడ్, అన్నసత్రాలను పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడుతూ నేడు జరగనున్న సమావేశం విజయవంతం అయ్యే విధంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేసి సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. దేశంలోనే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో తాను గతంలో ఎంపిగా ఉండి అత్యధిక పార్టీ సభ్యత్వాలు నమోదు చేయించడం జరిగిందని, అదే స్థాయిలో దేశంలోనే అత్యధిక మెజార్టీతో నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గెలవబోతున్నాడని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే రూ.200 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నియోజ కవర్గంలోని అన్ని మండలాలను కలుపుతూ రహదారులను డబల్ రోడ్లుగా మార్చేందుకు రూ.130 కోట్లు నిధులు మంజూరు చేయించడం జరిగిందని, ఆర్అండ్‌బి బంగ్లా ఆధునీకరణకు రూ.9 కోట్లు, తాను గతంలో మంత్రిగా ఉన్న కాలంలో హుజూర్‌నగర్‌లో నిర్మించిన 2వేల ఇండ్లు పూర్తి చేసేందుకు రూ.70 కోట్లు, హుజూ ర్‌నగర్‌లో ఐటిఐ కళాశాల మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరిగిందని, ఎన్నికల అనంతరం అనేక



అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి హుజూర్‌నగర్ నియోజవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. సభ విజయవంతానికి 10 కమిటీలను, కన్వీనర్లను ప్రకటించడం జరిగిందని, సభకు ఏఐ సిసి ఇంఛార్జ్ శ్రీమతి దీపాదాస్ మున్షీ, ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఆర్అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్‌గౌడ్, దామోదర్‌రెడ్డి, 7నియోజక వర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు ఎమ్మెల్యేలు, జడ్‌పిటిసిలు, పార్టీ అధ్యక్షులు, మార్కెట్ కమిటి చైర్మన్లు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, మండల అధ్యక్షులు భూక్యా మంజునాయక్, ఎంపిపి భూక్యా గోపాల్, గూడెపు శ్రీను, పద్మ కోటేశ్వర రావు, అదూరి కిశోర్‌రెడ్డి, అప్పారావు, సింగారపు సైదులు, భీముడునాయక్, ఎండి.నిజాముద్దీన్, డి.వి.సుబ్బారావు, గెల్లి రవి, సంపత్‌రెడ్డి, బచ్చలకూరి బాబు, సక్రునాయక్, మహేష్‌గౌడ్, బాలునాయక్, గురవయ్య, కరీం, ఎం.ఎం.యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ఆవిర్భావంతోనే బడుగు, బలహీన వర్గాల్లో రాజకీయం చైతన్యం

: టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి

చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త

తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్న లక్ష్యంతో 1982 మార్చి 29న అభిమానుల మధ్య తెలుగుదేశం పార్టీని స్థాపించిన నందమూరి తారక రామారావు అనతి కాలంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన ఘనత టిడిపి, ఎన్టీఆర్‌దేనని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జీ జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన అనంతరం కేక్ కట్ చేసి జెండావిష్కరణ గావించారు. ఈ సందర్భంగా సంతోజవ సీతయ్య, గంగాపురం దశరథ, మారగోని అశోక్ గౌడ్, పాశం రఘుపతిలను ఘనంగా సత్కరించారు. అనంతరం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల ప్రజల్లో రాజకీయ చైతన్యం తీసుకువచ్చి తెలుగు జాతి గౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి అనేక సంక్షేమ పథకాలను అమలు చేసి పేద ప్రజలకు అండగా నిల్చిన పార్టీ టిడిపి అన్నారు. టిడిపి ఆవిర్భావం నాటి నుంచి తెలుగు ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందన్నారు. చరిత్ర ఉన్నంత కాలం టిడిపి



సంక్షేమ పథకాలు ప్రజల్లో చిరస్థాయిగా నిల్చిపోతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి.హన్నుబాయి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు నర్సింహా, కొలను వేణుగోపాల్‌రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, మారగోని అశోక్, ఎల్ల రాంరెడ్డి, పాశం రఘుపతి, బొమ్మిరెడ్డి మల్లారెడ్డి, ఎస్‌డి.వహీద్, ముత్యాల పాపిరెడ్డి, గోలికార్ ప్రభాకర్, సుర్కరి జంగయ్య, తడక కోటేశ్వర్, చిర్రగోని భిక్షపతి, గంగాపురం దశరథ, సంజీవ సీతయ్య, నూనె వెంకటేశం, గుర్రం నర్సింహా, నూనె లింగస్వామి, మల్లేశం, గట్టు లింగస్వామి, గంగాపురం రామకృష్ణ, నారగోని నరసింహ, పగిళ్ల రవీందర్, నల్లవోతు నర్సింహా, ఎర్ర అశోక్ తదితరులున్నారు.

# విద్యార్థులు విద్య దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలి

బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త

విద్యార్థులు విద్య దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలని ఆధ్యాత్మికవేత్త ట్రస్మా అడ్వైజర్ బండి రాజుల శంకర్ అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామంలో గల గాయత్రి విద్యానికేతన్ పాఠశాల 20వ వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు విద్య దశ నుంచే క్రమశిక్షణతో ఉండాలన్నారు. అప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలను అందుకోవడానికి అర్హత సాధిస్తారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ మండల వైస్పవి వెంకటేశం మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చిపెట్టే విధంగా నడవడిక ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా చైర్మన్ ఈసారపు అచ్చయ్యగౌడ్, కార్యవర్గ సభ్యులు ఈ.శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల కమిటీ సభ్యులు ఎరుకల భిక్షపతిగౌడ్, మాజీ సర్పంచు కడెం లతా



రాజేష్‌బాబు, సుర్వి వేణుగౌడ్, మాజీ ఉప సర్పంచు రంగ కృష్ణవేణి గోపాల్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి కేతావత్ అలివేలు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు బాషబోయిన రమేష్, ఉపాధ్యాయులు సువర్ణ, స్వప్న, ప్రియాంక, సంగీత, ప్రియా, పాండే, సుప్రియ, ప్రశాంతి తదితరులున్నారు.

## గాదరి కిషోర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి

: గౌని రాజారమేష్‌యాదవ్




హాలియా, ప్రభాతవార్త, మార్చి 29: మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలని యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ యువజన కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఎన్నో మంత్రి పదవులు చేసిన జానారెడ్డి మీద కుందూరు రఘువీర్‌రెడ్డిమీద ఎలాంటి మచ్చ లేదని, బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాలలోనే గాదరి కిషోర్ ఎన్నో దాడులు చేశారని , కుందూరు జానారెడ్డిని, రఘువీర్‌రెడ్డిలను అనే స్థాయి గాదరి కిషోర్‌కు లేదన్నారు. తక్షణమే గాదరి కిషోర్ వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంల నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, సీనియర్ నాయకులు రంగారెడ్డి, నకిరేకంటి సైదులు, అజ్జు, నర్సింహా, రాజశేఖర్, నాగరాజు, మహేష్, శ్రీకాంత్, సాగర్, వినోద్, ఎన్ఎస్‌యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:

అనుముల మండలం అనుముల గ్రామానికి చెందిన దేవులపల్లి రజిని ఇటీవల మృతి చెందడంతో తనతో పాటు చ దువుకున్న 2003-04 సంవత్సర 10వ తరగతి బ్యాచ్ స్నేహితులు కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈసందర్భంగా స్నేహితులందరూ కలిసి 50వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, పి.సైదులు, టి.సైదులు, సతీష్, భాస్కర్‌రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## బిజెవైఎం మండల కమిటీ ఎన్నిక

బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం యువమోర్చా కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని బిజెపి మండల అధ్యక్షులు ఇంజమూరి ప్రభాకర్, యువమోర్చా మండల అధ్యక్షులు కసగోని వంశీగౌడ్‌లు అన్నారు. శుక్రవారం యువమోర్చా



మండల కమిటీని ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పంజాల వంశీగౌడ్, పొడిశెట్టి సాయితేజ, కోతి ప్రదీప్‌గౌడ్, తిరిమని రామకృష్ణగౌడ్, పొట్ట శివ, బానోతు రమేష్, ప్రధాన కార్యదర్శులుగా జల్లి సాయిదత్త, దాసమోని శ్రీకాంత్; కోశాధికారిగా నెదురు కొండల్‌రెడ్డి, ఉప కోశాధికారిగా ఏర్పుల హనుమంత్ యాదవ్, కార్యదర్శులుగా గాదె గణేష్‌రెడ్డి, పోగాకు ఐలేష్, మేకల నవీణ్ యాదవ్, కసగోని అవినాష్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా ఆవుల బాబురావు, దబ్బేటి సుకుమార్, రాసాల మహేష్, బొరెడ్డి సంతోష్‌రెడ్డిలను ఎంపిక చేస్తూ నియామక పత్రాలను అందజేశారు.

# నేడు విద్యుత్‌కు అంతరాయం

హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:

హాలియా సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఏర్పడనున్నట్లు హాలియా విద్యుత్ ఏఈ బాలునాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హాలియా సబ్‌స్టేషన్ నుండి వచ్చే 11 కెవీ లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించుటకు ఎల్‌సీ తీసుకోనున్నట్లు దీనివల్ల అనుముల, ఈశ్వర్‌నగర్, ఇబ్రహీంపేట, పాలెం, రామడుగు ఫీడర్ పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఉంటుందని తెలిపారు. గృహ, వాణిజ్య, పరిశ్రమలు,రైతు వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## ఉపాధి పనుల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త

ఉపాధి హామీ పథకంలో పనిచేసే ప్రాంతాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు కల్పించాలని బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు తెలంగాణ భిక్షం శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వేసవిలో విస్తృతంగా సాగుతున్న పనుల వద్ద కనీస సౌకర్యాలు లేక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని, నీరు, నీడ వసతులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందించాలన్నారు.

## టీడీపీ ప్రజల కోసం పుట్టిన పార్టీ

: మువ్వా అరుణ్‌కుమార్

హాలియా, ప్రభాతవార్త, మార్చి 29:



తెలుగుదేశం పార్టీ ప్రజల కోసం పుట్టిన పార్టీ అని నాగార్జునసాగర్ నియోజక వర్గ ఇన్‌చార్జ్ మువ్వా అరుణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం తెలుగు దేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అనుముల మండలం కొత్తపల్లి గ్రామంలో టీడీపీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు, ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం కాయమని, మరో ఐదేళ్లలో తెలంగాణలో కూడా టీడీపీ అధికారం చేపడుతుందని ఎవరూ అధైర్యపడవద్దని కార్యకర్తలకు ధైర్యాన్ని నింపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు మందా తిరుపతి, సుబ్బు బలరాంరెడ్డి, కంచర్ల వెంకన్న, కుమురుకోటి వెంకన్న, దాసరి సైదులు, కూరాకుల శ్రీనివాస్, నర్రా పాపయ్య, కర్లె రమణారెడ్డి, గర్నెకుంటా బిక్షం, రావిళ్ల భాస్కర్, ఎల్లయ్య, ఏసు, కనకరాజు శ్రీనివాస్, బొడ్డు కిరణ్, వేముల రామస్వామి, ముజ్జా రవి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 29 ప్రభాతవార్త

ఓటిడిపితోనే పేద వర్గాలోల , సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభించిందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండలంలో శుక్రవారం టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేసి మాండలిక వ్యవస్థను ఏర్పాటు చేసిన ఘనత టిడిపిదేనన్నారు. టిడిపి ఆవిర్భావంతో రాష్ట్రంలో రాజకీయ చైతన్యం వచ్చిందన్నారు. పేద ప్రజల సంక్షేమానికి టిడిపి ప్రభుత్వం ఎనలేని సేవలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్, నాయకులు అవ్వారి సుబ్బారావు, ముత్యాల విజయ్‌కుమార్, కొలను వేణుగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచు శ్రీపతి రాంరెడ్డి, నాయకులు నర్రి నర్సింహా, పగిళ్ల రవీందర్, గోవరాజు భిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ల సత్తయ్య, మెగుదాల రాములు, బొడ్డుపల్లి అంజయ్య, అప్పిడి మల్లారెడ్డి, నల్లబోతు నరసింహ, యాదయ్య తదితరులున్నారు.





# తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*నడిగూడెం,మార్చి29, ప్రభాతవార్త :*
మండల కేంద్రమైన నడిగూడెంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ మాట్లాడుతూ .. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్‌టీఆర్ చేసిన కృషి ఎనలేనిదని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలకు రాజ్యాధికారం కల్పించే లక్ష్యంతో వారి అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని అన్నారు. రూ. 2లకే కిలో బియ్యం, సగం ధరకే జనతా వస్త్రాలు, పక్కా ఇండ్ల నిర్మాణం తదితర సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టీఆర్‌దేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు



జబీర్, కార్యదర్శి దేవరంగుల వీరన్న, నాయకులు సీతయ్య, నర్సయ్య, పిచ్చయ్య, ఆంజనేయులు, వెంకటి, వెంకన్న, మహేష్, శ్రీను,పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి: అంజి యాదవ్

*కోదాడ రూరల్,ప్రభాతవార్త:*



కోదాడకు చెందిన బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి యాదవ్ ఇటీవల రాష్ట్ర నాయకుల సమక్షంలో బీజేపీలో చేరారు. కాగా శుక్రవారం కోదాడలో ఆయన నివాసంలో స్థానిక బీజేపీ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ.. అందరు ఐక్యంగా నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేద్దామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిని గెలిపించేందుకు ముమ్మరంగా ప్రచారం చేద్దాం అన్నారు. ప్రధాని మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితుడై తాను బీజేపీలో చేరానని, అందరి సహకారంతో నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేస్తానన్నారు. దేశాన్ని పాలించే శక్తి బీజేపీకి మాత్రమే ఉందని, మళ్ళీ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో బీజేపీ విజయం సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా అంజి యాదవ్‌ను స్థానిక బీజేపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ, సీనియర్ నాయకులు నూనె సులోచన, బొలిశెట్టి కృష్ణయన, యాదా రమేష్, మతీన్, చిలుమూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

*నడిగూడెం,మార్చి29, ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన నడిగూడెం చుట్టుపక్కల గ్రామాల్లో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలు క్రైస్తవులు ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాల్లో చర్చిలను ఆకర్షణీయంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రైస్తవులు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. యేసుక్రీస్తును ప్రపంచ వ్యాప్తంగా 90 శాతం మంది ప్రజలు ఆరాధిస్తున్న దేవుడని శిలువలో ప్రేమను గూర్చి ప్రపంచానికి బోధించారని అన్నారు. చర్చిలలో పాస్టర్లు గుడ్ ఫ్రైడే వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. ఉపవాస దీక్షలను ఆచరించారు. జాగరణ చేశారు. పేదలకు ధానాలు చేశారు. నడిగూడెం బృందావనపురం, రామాపురం, తెల్లబెల్లి, వల్లాపురం, సిరిపురం, తదితర గ్రామాలలో చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గ్రామాల్లో సిలువ మార్గాన్ని క్రైస్తవులు నిర్వహించారు. పలువురు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

# మాధవరం మస్జిద్‌కు కుర్చీల బహుకరణ

*మునగాల ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని మదీనా మస్జిద్‌కు గ్రామానికి చెందిన గొట్టిపర్తి శ్రీరాములు వారి తల్లిదండ్రులు జానయ్య లక్ష్మీల జ్ఞాపకార్థం శుక్రవారం సుమారు రూ.35వేల విలువైన 60 కుర్చీలు బహుకరించారు. ఇంత మంచి సహకారం అందించిన శ్రీరాములును మదీనా మస్జిద్ సభ్యులు శాలువాతో సత్కరించారు. కులమతాలకు భిన్నంగా కుర్చీలు బహుకరించిన శ్రీరాములను పలువురు గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ సదర్, షైక్ సైదా, హుస్సేన్, బుజ్జులు, బొజ్జ మియా, నాగుల్, పకీర్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# పానుగోడులో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు

*గరిడేపల్లి, మార్చి 29 ప్రభాతవార్త*



మండలంలోని పానుగోడు గ్రామంలోని సెయింట్ మేరీస్ చర్చిలో శుక్రవారం గుడ్‌ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవరెంట్ ఫాదర్ అరిక జోసెఫ్ మాట్లాడుతు మానవాళిని పాప విముక్తులను చేసేందుకే క్రీస్తు భూమిపై అవతరించారని తెలిపారు. కరుణామయుడి జననం విశిష్ట మైందని, మరణ విధానం కూడా సాటిలేనిదని తెలిపారు. గుడ్‌ఫ్రైడే , ఈస్టర్ ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన పర్వదినాలని తెలిపారు. శిలువపై తన రక్తాన్ని చిందించి దీన జనోద్ధరణ కోసం తనకు తానుగా అర్పించుకన్న రోజును గుడ్‌ఫ్రైడే గా మూడవ రోజు తిరిగి పునరుత్థానమైన ఆదివారాన్ని ఈస్టర్గా గా వ్యవహరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో రెవరెంట్ ఫాదర్ జోసెఫ్, రెవరెంట్ ఫాదర్ నరేష్, సిస్టర్స్ జైమోల్, అనూష, మేరి తదితరులు పాల్గొన్నారు.

# మండల పరిషత్ అధికారిగా దుర్గా ప్రసాద్

*నడిగూడెం,మార్చి29, ప్రభాతవార్త :*
నడిగూడెం మండల పరిషత్ అధికారి (ఎంపీవో)గా వై.దుర్గాప్రసాద్‌ను నియమిస్తూ కలెక్టర్ వెంకటరావు శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో సయ్యద్‌ఇమామ్ తెలిపారు. దుర్గాప్రసాద్ ప్రస్తుతం నడిగూడెం గ్రేడ్ 1 పంచాయతీకార్యదర్శిగా పనిచేస్తున్నారు. ఆయనకు మండల పరిషత్ అధికారిగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇంతకు ముందు ఎంపీవోగా పనిచేసిన వై.లింగారెడ్డి సస్పెన్షన్ కావడంతో దుర్గాప్రసాద్‌కు ఎంపీవోగా అదనపు బాధ్యతలు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ అయినట్లు ఎంపీడీవో తెలిపారు.

# పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకున్న తెలుగుదేశం శ్రేణులు

*మునగాల ప్రభాతవార్త:*



మునగాల మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ ఆధ్వర్యంలో 42వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజన్న గోపాలరావు, గాడిపర్తి మోహన్‌రావు, జంగిలి గోపి, చలసాని మాధవరావు, దేవినేని రాఘవేంద్రరావు, సైదా చాంద్ పాషా, ఖాజావలి వెంకన్న, గురునాథం అశోక్ తదితరులు పాల్గొన్నారు. పార్టీకి బలం కార్యకర్తలే అని, అది ఉన్నంతకాలం పార్టీకి ఎలాంటి ఇబ్బంది ఉండదు అని తెలియజేస్తూ పార్టీ నాయకత్వంలో సమన్వయం చేసుకొని పూర్వవైభవం దిశగా అడుగుల వేస్తూ పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తామని నాదెళ్ల గోపాలరావు తెలియజేశారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు

**పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:** మండలంలోని పలు చర్చిలలో గుడ్‌ఫ్రైడేను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో చర్చిల్లో ఉదయం గ్రామ పుర వీధులలో యేసు క్రీస్తు చేసిన త్యాగాన్ని స్మరిస్తూ సిలువ మార్గాన్ని నిర్వహించారు. యేసు క్రీస్తు సిలువలో తన రక్తాన్ని చిందించి మానవాళి పాపాల నిమిత్తం సిలువలో మరణించిన క్రీస్తు త్యాగాలను చర్చిలలో వివరిస్తూ మానవాళిపట్ల ప్రేమ,నిస్సహాయులపట్ల కరుణ, శత్రువులపట్ల క్షమాపణ,సహనం, త్యాగం ఇవన్నీ తన జీవితంలో బోధనల ద్వారా లోకానికి ఇచ్చిన సందేశాలని పేర్కొన్నారు. 40రోజుల ఉపవాస దీక్ష విరమించుకున్న సందర్భంగా అల్పాహార విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు,సంఘ పెద్దలు, యేసురత్నం,ఒగ్గు సామేల్, సుధా,చలిగంటి రత్నకుమార్ స్వప్న,పొదవంగి సోమయ్య శోభ, బొక్క ఏలియారాజు,దేవాదానం,జీవరత్నం,ఒగ్గు అఖిల్‌కుమార్, ఒగ్గు ఆకాంక్ష, వివిధ గ్రామాల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పాల్గొన్నారు.



# సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

*నడిగూడెం,మార్చి29, ప్రభాతవార్త :*
నేడు హుజూర్‌నగర్ నియోజకవర్గం మట్టపల్లి గ్రామంలో నిర్వహించే నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్య నాయకుల ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి కోరారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నందున మండలంలోని ముఖ్య నాయకులంతా పాల్గొనాలన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీపాదాస్ మున్షి ఏఐసీసీ కార్యదర్శి రోహిత్‌చౌదరి, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు హాజరవుతున్నందున ముఖ్య నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని వెంకటరెడ్డి కోరారు.

# రబీలో పెరిగిన వరి దిగుబడులు

**మునగాల ప్రభాతవార్త:** మునగాల మండలంలో రబి సీజన్ వరి దిగుబడిలో గణనీయంగా పెరగడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ నీటి విడుదల లేక బోర్లు బావల కిందనే సేద్యం చేసిన రైతులకు దిగుబడులు పెరగడం, ధర పలకడంతో పెట్టిన పెట్టుబడులతో పాటు రైతులకు మిగులుబాటు ఉంటుందన్నారు. ప్రధానంగా కౌల రైతులకు గిట్టుబాటు లభిస్తుంది అన్నారు. నిన్నటి దాకా పలు ఆటుపోటులతో నీటి కటకటతో బయటపడటం జరిగింది. దీంతో వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయి.

# బ్యాంకు మోసానికి పాల్పడిన ఉద్యోగి అరెస్టు

### యువత బెట్టింగ్ యాప్‌లకు అలవాటు పడొద్దు

### నాగార్జునసాగర్ సిఐ బీసన్న

**నాగార్జునసాగర్, మార్చి29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్‌కు చెందిన ఫీల్డ్ అఫీసర్ కేతావత్ గిరీష్ బ్యాంకులోని డబ్బును కాజేసిన సంఘటనపై శుక్రవారం నాగార్జునసాగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం నాగార్జునసాగర్‌లోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ కేతావత్ గిరీష్ ఆఫీసర్‌గా పని చేస్తూ ఖాతాదారులు జమ చేసిన రూ. 6,57,000 సొంతానికి వాడుకొని బ్యాంకను మోసం చేయడంతో తన సొంత ఆస్తులను సైతం అమ్మి రూ.40లక్షలు బెట్టింగ్ యాప్‌ల ద్వారా పోగొట్టుకున్నట్టు తెలిపారు. బ్యాంకు ఉన్నతాధికారుల ఫిర్యాదు మేరకు నాగార్జునసాగర్ పోలీసులు గిరీష్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిఐ బీసన్న తెలిపారు. యువత బెట్టింగ్ వ్యసనాలకు అలవాటుపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని సిఐ బీసన్న సూచించారు.యువత పెడదారి పట్టకుండా తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారిని గమనిస్తూ మంచి



మార్గంలో నడిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. బ్యాంకు మోసానికి పాల్పడిన ఉద్యోగి కేసును చేధించడంలో ప్రతిభ కనబరిచిన నాగార్జునసాగర్ ఎస్ఐ సంపత్‌గౌడ్, హెడ్ కానిస్టేబుల్ గురునాథం, జావేద్, హోంగార్డు రామ్మోహన్ నరసింహ, విజయ్, ప్రభులను సిఐ, డిఎస్‌పిలు అభినందించారు.

# నల్లగొండ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా వెంకట్ రెడ్డి

*నల్లగొండ అర్బన్, మార్చి 29, ప్రభాతవార్త:-*



నల్లగొండ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సిరిగిరి వెంకట్ రెడ్డి, గోసుల మోహన్‌పై 33 ఓట్ల ఆదిక్యంతో వెంకట్ రెడ్డి గెలుపొందారు. గురువారం జిల్లా కోర్టులో బార్ అసోషియేషన్ ఎన్నికలు నిర్వహించారు. హోరాహోరి పోరులో సిరిగిరి వెంకటరెడ్డి గెలుపొందారు. జనరల్ సెక్రటరీగా గిరి లింగయ్య, ఉపాధ్యక్షులుగా జి.శ్రీనిసవాస చక్రవర్తి, పులిజాల కార్తీక్, జాయింట్ సెక్రటరీగా మామిగి ప్రమీల, కోశాధికారిగా ముంచుకొండ రమేష్, సాంస్కృతిక కార్యదర్శిగా బి.నగేష్, గ్రంథాలయ కార్యదర్శిగా ఈటల వెంకటేశ్, స్పోర్ట్స్ సెక్రెటరీగా సూర చంద్రశేఖర్, మహిళా ప్రతినిధిగా ఎం.భాగ్యమ్మ, కార్యవర్గ సుభ్యులుగా బి. అశోక్, నిమ్మల భీమార్జున్ రెడ్డి, మంద నగేష్, జి.కృష్ణమూర్తి, ఏ.వెంకట్ రెడ్డి, పి.బ్రహ్మాచారి, డి. నర్సాజి, వి.సత్తయ్య ఎన్నికైనట్లు బీఫ్ ఎన్నికల అదికారి ఎంఎం వాసిక్, అసిస్టెంట్ ఎన్నికల అదికారి లెనిన్ బాబు, మసియుద్దీన్ తెలిపారు. ఈ సందర్భందగా నూతనంగా ఎన్నికైన అద్యక్షడు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జూనియర్, సీనియర్ న్యాయవాదుల మధ్య సఖ్యతను ఏర్పరిచేందుకు కృషి చేస్తానని, వారి సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. బార్ అసోసియేషన్ ఖ్యాతిని పెంచే విధంగా పనిచేస్తానని సభ్యులకు హామీ ఇచ్చారు. నూతనంగా ఎన్నికైన అద్యక్షులకు, కమిటీ సభ్యులను సీనియర్, జూనియర్ న్యాయవాదులు శాలువాలు పూటమాలలతో ఘనంగా సన్మానించారు.

# డాక్టర్ల బృందానికి అభినందన సభ

*నల్లగొండ అర్బన్, మార్చి 29, ప్రభాతవార్త:-*

ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవన్లో ఇండియన్ మెడికలన అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ ఎలక్షన్‌లో ఈ మధ్యకాలంలో అత్యధిక మెజారిటీతో గెలుపొందినటువంటి డాక్టర్ల బృందానికి అభినందన సభ ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి టిఎస్ఎంసి సభ్యులైన డాక్టర్ శ్రీనివాస్ డాక్టర్ నరేష్, డాక్టర్ శ్రీకాంత్ శ్రీకాంత్ జుకూరు. డాక్టర్ విష్ణులను పుష్పగుచ్ఛాలతో శాలువాలతో సత్కరించినారు. ఈ కార్య క్రమానికి ఐఎంఏ నీలగిరి బ్రాంచ్ అధ్యక్షుడు డాక్టర్ అనిత రాణి మాట్లాడుతూ గవర్నమెంట్, ప్రైవేట్ డాక్టర్లుకు సమాజంలో ఉన్న సమస్యలు ఒత్తిళ్ళు, నూతనంగా ఎంబిబిఎస్ పాసైన మెడికల్ స్టూడెంట్స్‌కు రిజిస్ట్రేషన్లు, పలు సమస్యల మీద టిఎస్ఎంసిటీం సభ్యులు త్వరగా పరిష్కరించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఐఎంఏ మాజీ వైస్ ప్రెసిడెంట్ ఏసిహెచ్ పుల్లారావు మాట్లాడుతూ విభాగాలు ఎన్ని ఉన్నా డాక్టర్లందరూ ఒకటేనని ఒకరు



సమస్యను తమ సమస్యగా భావించి డాక్టర్లుకు ఎదురవుతున్న కష్టనష్టాలను త్వరితగతిన పరిష్కరించుకుని మంచి పేరు తెచుకోవాలని టి.ఎస్.ఎం.సి బృందాన్ని కోరారు. ఈ అభినందన సభలో ఐఎంఏ నీలగిరి సెక్రటరీ డాక్టర్ రమేష్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విజయ్, డాక్టర్ రాజేశ్వరి, డాక్టర్ సుచరిత, సుబ్బారావు డాక్టర్ దేవాదినం, డాక్టర్ సుధాకర్, డాక్టర్ వినోద్, డాక్టర్ విశ్వజ్యోతి తదితరులు నల్లగొండ మెడికల్ కాలేజ్ నుంచి మెట్టుమొదటి బ్యాచ్‌లో పాస్ అయినటువంటి మెడికల్ స్టూడెంట్స్ పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ శిఖర ప్రతిష్ట కరపత్రాల ఆవిష్కరణ



**గుర్రంపోడ్, మార్చి29,ప్రభాతవార్త:** గుర్రంపోడ్ మండలం కొప్పోలు గ్రామంలో ఏప్రిల్ 15వ తేదిన నిర్వహించనున్న శ్రీ సీతారామచంద్రస్వామి శిఖర ప్రతిష్ట, పార్వతీదేవి, నందీశ్వర విగ్రహ, యంత్ర ప్రతిష్ట, బొడ్రాయి ప్రతిష్టలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం కొప్పోలు శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ ప్రాంగణంలో కమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి ఆవుల వెంకన్న, బల్గూరి నగేష్‌గౌడ్, మాజీ సర్పంచ్ జ్యోతి లింగారెడ్డి, శంకర్‌గౌడ్, బొమ్మ శ్రీనివాస్, తేలుకుంట్ల రవి, కస్తూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చర్చిలలో గుడ్ ఫ్రైడే

**తిరుమలగిరి, మార్చి 29, ప్రభాతవార్త:-** తిరుమలగిరి మండలంలోని వివిధ గ్రామాలలో క్రిస్టియన్ సోదరులు మరియు మున్సిపాలిటీ కేంద్రంలో సి.ఎస్.ఐ సెయింట్ మార్క్ చర్చిలో గుడ్‌ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా



పాస్టర్ డి.పురుషోత్తం శాంతి సందేశాన్నిస్తూ క్రీస్తు సిలువనెక్కిన రోజు శాంతియుత సమాజం కోసం సన్మార్గ జీవనాన్ని మానవజాతికి తెలియజేయడం కోసం సిలువనెక్కిన క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజు అన్నారు. క్రీస్తు మరణించిన నామాన్ని స్మరిస్తూ బైబిల్ పాఠాలు కీర్తనలు పాడుతూ భక్తి శ్రద్ధలతో గుడ్‌ఫ్రైడే జరుపుకున్నారు. ఆరాధన అనంతరం మహిళలు, పురుషులు, యువకులు, పిల్లలు 40 రోజుల ఉపవాస కార్యక్రమం ముగించుకొని సంఘ మంతటికి సహకార భోజనం, చల్లని పానీయాలు, పండ్లు సేవించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి గ్రూప్ సెక్రటరీ ఘంట సాలమొన్ పనిగిరి యూత్ సెక్రెటరీ చింతపల్లి విజయ్, గంట యాకోబు, మద్దెల ప్రభుదాస్, మాల మహానాడు అద్యక్షులు గంట లక్ష్మన్, ఉపాద్యక్షుడు గంట సందీప్, స్త్రీల మైత్రి సెక్రెటరీ పెరుమల్ల సునంద, సుకన్య, మేరీ, కలమ్మ తదితరులు పాల్గొన్నారు.




# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

*నల్లగొండ అర్బన్, మార్చి 29, ప్రభాతవార్త:-*



భక్తిశ్రద్ధలతో ఏసుక్రీస్తు నామ స్మరణలతో క్రైస్తవ సోదరులు శుక్రవారం గుడ్ ఫ్రైడే నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ మరియారాన్ని చర్చి నుండి క్రీస్తు ప్రభువు అనుభవించిన శిలువ పాటలు నాటిక రూపంలో ప్రదర్శనతో మర్యాగిరి కొండపై ముగిసాయి. ఈ సందర్భంగా ఫాదర్ జోసఫ్ రెడ్డి మాట్లాడుతూ, ఏసు



బోధనలు మానవాళికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. యేసు చూపిన కరుణ,సేవ,ప్రేమ మార్గాలలో అందరం పయనించాలన్నారు. గుడ్ ఫ్రైడే సందర్భంగా పట్టణంలోని చర్చిలలో భక్తులు భక్తిశ్రద్ధతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రైస్తవులు భారీగా తరలివచ్చారు. చర్చి ప్రాంతం కిటకిటలాడింది. యేసయ్య భక్తి గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పాద శ్రావణ్, ఫాదర్ ఆల్లారెడ్డి, సెయింట్ ఆల్ ప్రిన్సెప్ స్కూల్ బ్రదర్, లిటిల్ ఫ్లవర్ స్కూల్ సిస్టర్స్, లెప్రసి హెల్త్ సెంటర్స్, మరియు రాజు, పసల శౌరయ్య పాల్గొన్నారు.

# ఘనంగా గోమాత పూజా కార్యక్రమం

*హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 29 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మినర్సింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శు క్రవారం గోమాతకు గోపూజకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలివారిచే దేవాలయంలో ఉదయం నుండే భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోమాతకు గోపూజ కార్యక్రమానికి సాకరించిన భక్తులు కుంట వెంకటేశ్వర్లు వెంకట నర్సమ్మ దంపతులు, నారపురాజు రంగనాయకమ్మలకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. అదేవిధంగా దేవాలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నకిరెకల్‌కు చెందిన కోట్ల మనోజ్‌కుమార్ యశ్విత‌లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా దేవాలయంలో నిర్వహించే అన్నదాన కార ్యక్రమంలో భక్తులు మంచినీరు త్రాగేందుకు సౌకర్యార్థం కల్మల్‌చెరువు గ్రామానికి చెందిన ఉదయ శ్రీ50 గ్లాస్‌లు, హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన వేముల వెంక టేశ్వర్లు 50 గ్లాస్‌లను దేవాలయానికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార ్యనిర్వహణ అ ధికారి ఎంపి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గోపాల ం, మాడుగుల లింగయ్య, య రగాని గురవయ్య, ఎడ్ల విజయ్, అనసూయమ్మ, ఎలమంచమ్మ, లక్ష్మి, భాగ్యలక్ష్మి, నాగమణి, తుమ ్మల మట్ట పల్లి, ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, వై.కిరణగౌడ్, వై. రమేష్, వై.ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి రథోత్సవం





## ..హాజరైన ఎమ్మెల్యే బాలు నాయక్

__చింతపల్లి ,29మార్చి,ప్రభాతవార్త:__

శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి దీవెనలు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ కోరుకున్నారు.చింతపల్లి మండలం తీదేడు (వెంకటంపేట) గ్రామంలో గుట్టపైఉన్న శ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం తెల్లవారుజామున నిర్వహించిన రథోత్సవం కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని హామి ఇచ్చారు.గ్రామంలో వసంతోత్సవ కార్యక్రమం హోలీ,స్వామివారి మంగళహారతి, జాతర ముగింపు ఉత్సవ కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి ఆశిస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి కొందూరు భవాని పవన్ కుమార్,తీదేడు గ్రామ మాజి సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, ఎంపిపి జానీ యాదవ్, దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకలు సిరాజ్‌ఖాన్, సిరందాసు కృష్ణయ్య, దాసరి శ్రీనివాస్ యాదవ్, హరి నాయక్, ధరణిపతి రమణరావు, కొరివి యాదగిరి, సోనాగంటి కృష్ణమాచారి, మోర కిరణ్‌బాబు, కలగోని రాజు, గోవర్ధనాచారి,గునమోని శ్రీనివాస్, దాసరి ముత్తయ్య,దాసరి మారయ్య, అంజయ్య, ఊరె జనార్ధన్, శివర్ల శంకర్‌యాదవ్, ఈడమోని శ్రీనివాస్,వెంకటేష్,గునమోని కొండల్, కాయితి రాజవర్ధన్‌రెడ్డి,కాయితి కిరణ్‌రెడ్డి,మునగాల విశ్వనాథం,గురవయ్య, పరిపూర్ణచారి, పూజారి ప్రభాకర్‌శర్మ, శ్రీనివాస్, గ్రామ ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లంబావి బిజెపి నూతన కమిటీ ఎన్నిక

__చౌటుప్పల్, మార్చి 29 ప్రభాతవార్త__



చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామ బిజెపి సమావేశం శుక్రవారం మండల పార్ట అధ్యక్షులు చినుకని మల్లేశం, ఉపాధ్యక్షులు కంది దాన్‌రెడ్డిల సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ అధ్యక్షునిగా బత్తిని బాలరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షునిగా పిల్లలమర్రి శ్రీనివాస్, కొంగరి వేణుకుమార్, ప్రధాన కార్యదర్శిగా కంకల భాస్కర్, సహాయ కార్యదర్శులుగా తాటి శివకుమార్, బాలం వెంకటేశం, కార్యవర్గ సభ్యులుగా బాలం రాజేందర్, సుర్కంటి సంజీవరెడ్డి, బాలం అశోక్, కంకల రామలింగం, కంకల గణేష్, కంకల మహేష్, బాలం రోహిత్, చెరుకుపల్లి శివ, కంకల కృష్ణయ్య, పెనుగొండ రాకేష్, కొయ్యడ వేణు, రాణిగండి శేఖర్, బాలం పవన్, బాలం విగ్నేష్, కంకల నరేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు కంది లక్ష్మారెడ్డి, కైరంకొండ అశోక్, సుర్కంటి రవీందర్‌రెడ్డి, గుర్రం లింగారెడ్డి, కంది మల్లారెడ్డి, కంకల శేఖర్ తదితరులున్నారు.

## దేవరకొండలో ఘనంగా టిడిపి 42వ ఆవిర్భావ దినోత్సవం

**దేవరకొండ, మార్చి 29, ప్రభాతవార్త:** దేవరకొండ పట్టణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి వస్కుల కృష్ణయ్య ఆధ్వర్యంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల బాధల్ని చూసి చలించి మార్చి 29, 1982న తెలుగుదేశం పార్టీ స్థాపించి అనతి కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోతి అమరేందర్‌రెడ్డి, గార్లపాటి శ్రీను, చిలుకూరి బ్రహ్మాచారి, నీల సుమన్, గార్లపాటి కృష్ణ, దొడ్డి శ్రీను, చింతల వాసు, చంద్రమౌళి, మల్లికార్జున్, విద్యార్థి సంఘం నాయకులు వస్కుల రాజేష్, జరుపుల జగన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు తేలనున్న విశ్వాస అవిశ్వాసం నడుమ ఎంపిపి తుది పరీక్ష

__మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:__

హైకోర్టు ఆదేశాల మేరకు చండూరు ఆర్డీవో జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం మర్రిగూడ ఎంపిపి అవిశ్వాస అవిశ్వాసం నడుమ ఎంపిటిసిల తుది పరీక్ష నేడు జరుగనున్నట్లు మర్రిగూడ ఎంపిడివో ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మండలంలోని ఆయా గ్రామాల 11మంది ఎంపిటిసిలు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని ఎంపిడివో అన్నారు.

## ఎప్రిల్ 2న సిపిఎం పార్టీ విస్తృత సమావేశం

__మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:__

ఎప్రిల్ 2న చౌటుప్పల్ మండలం సిపిఎం పార్టీ విస్తృత సమావేశం గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడుతుందని మండల సిపిఎం పార్టీ కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఒక ప్రకటనలో తెలిపారు.మునుగోడు నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు సమావేశానికి విధిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## ప్రభలుతున్న విష జ్వరాలు

### ...తల్లడిల్లుతున్న ప్రజలు

__మర్రిగూడ,29మార్చి,ప్రభాతవార్త:__

ఆయా గ్రామాలలో చాపకింద నీరులా వ్యాపిస్తున్న విష జ్వరాలతో ప్రజలు తల్లడిల్లుతున్నారు. కీళ్ల నొప్పులు, జ్వరం,ఆకలి మందగించడం తదితర లక్షణాలతో నాలుగైదు రోజులుగా మంచాన పడుతున్నారు. తక్షణం ఆయా గ్రామాలలో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని ప్రభుత్వ వైద్యాధికారులను ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

**మఠంపల్లి మార్చి 29 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మినరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శు క్ర వారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్య క్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శా స్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చె న్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి నర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మునుగోడు వార్త

## రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన

### .... మున్సిపాలిటీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న

__చండూరు రూరల్,29మార్చి,ప్రభాతవార్త:__



మండలంలోగల తుమ్మలపల్లి రామలింగేశ్వర స్వామి ఆలయంలో జాతర సందర్భంగా శుక్రవారం చండూరు మున్సిపాలిటీ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న స్వామివారికి పంచామృతాలతో అభిషేకం చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలోని ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థించామన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటి చైర్మన్ గజ్జల కృష్ణారెడ్డి, ఆలయ పూజారులు ,డైరెక్టర్లు, పన్నాల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

__చండూరురూరల్,29మార్చి,ప్రభాతవార్త:__



చండూరు మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన కురుపాటి కుమార్ ఇటీవల మరణించారు.మాజి ఎంపిపి తోకల చంద్రకళ వెంకన్న శుక్రవారం కుమార్ కుటుంబ సభ్యలను కలిసి వారికి మనోధైర్యం కల్పించారు.కుమార్ సతీమణికి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.కష్టాలలో ఉన్న పేద ప్రజలకు సహాయం చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారన్నారు.వారి వెంట కాసాల వెంకట్‌రెడ్డి,సురేష్,గణేష్‌లు ఉన్నారు.

## డాన్‌బోస్కో కళాశాలలో గుడ్ ఫ్రైడే వేడుకలు

__చండూరురూరల్,29మార్చి,ప్రభాతవార్త:__

చండూరు మున్సిపాలిటీలోగల డాన్‌బోస్కో జూనియర్ కళాశాలలో గుడ్‌ఫ్రైడే వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బాలశౌరిరెడ్డి మాట్లాడుతూ క్రీస్తుసిలువను ఎక్కిన రోజు శాంతియుతంగా సమాజం కోసం సన్మార్గ జీవనాన్ని మానవజాతికి తెలియజేయడం కోసం సిలువనెత్తిన క్రీస్తు తన రక్తాన్ని చిందించిన రోజని అన్నారు.క్రీస్తు మరణించిన నామాన్ని స్మరిస్తూ బైబిల్ పఠనలు,సంకీర్తనలతో భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫాదర్ సురేష్, రాజేష్, ఫాదర్ కిషోర్, బ్రదర్ సుదాకర్,బ్రదర్ స్టీఫెన్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# అధికమవుతునన్న ఎండ తీవ్రత...ఆరోగ్యాలు జాగ్రత్త - చిరుమర్తి



నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

ఎండ తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహించి కాపాడుకోవాలని నకిరేకల్ మాజీ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య కోరారు.శుక్రవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండడం,ఈ ఏడాది ఒక్కసారిగా నాలుగైదు డిగ్రీలు అధికంగా నమోదు అవ్వడం జరుగుతుంది కావున ప్రజలు వాతావరణ మరియు ఆరోగ్యశాఖ హెచ్చరికలను పాటిస్తూ తగిన జాగ్రత్తలను తీసుకోవాలని ఆయన కోరారు.రాష్ట్రంలో క్రమంగా పెరుగుతన్న ఉష్ణోగ్రతలు, ముఖ్యంగా పరివాహక ప్రాంతంలో కూడా ఉష్ణోగ్రతలు అధికమవుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్న పిల్లల పైన తీవ్ర ప్రభావం చూపుతాయని కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఉదయం 11 నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమయితే తప్ప బయటకు రావద్దని, కూలీ పనులకు వెళ్ళే వారు త్వరగా పని ముగించుకుని ఇంటికి చేరుకోవాలని అన్నారు.ప్రభుత్వం ఆరోగ్య శాఖను వెంటనే అప్రమత్తం చేసి ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకునేలా అవగాహన కల్పించడంతో పాటు ఓఆర్ఎస్ వంటివి అందించాలని ఆయన కోరారు.మండుతున్న ఎండల బారిన పడకుండా ఉపాధి హామీ పథకం కూలీలకు తగిన వసతులు కల్పించాలని అన్నారు.




## చిట్యాలలో పోలీసుల కవాతు

చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త:



త్వరలో జరగబోయే లోక్‌సభ ఎన్నికల దృశ్య చిట్యాల మున్సిపల్‌లో పోలీసులు కేంద్ర బలగాల చేత ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పి కె.శివరాంరెడ్డి మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా ఉండాలని శుక్రవారం కేంద్ర బలగాలచే స్థానిక పోలీసులచే కవాతు నిర్వహించనున్నట్లు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐకె నాగరాజు, ఎస్ఐలు సైదాబాబు, లింగయ్య, అంతిరెడ్డి సురేష్ చిట్యాల నార్కట్‌పల్లి సిబ్బంది ఉన్నారు.

## తెలుగు సాహితీవేత్తకు మద్రాసు విశ్వవిద్యాలయం ఆహ్వానం



నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త

చెన్నై మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఎప్రిల్ 5న అంగరంగ వైభవంగా నిర్వహించనున్న శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది పర్వదిన వేడుకలకు మండలంలోని నక్కలపల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, కవి, రచయిత, పుడమి సాహితీ వేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డికి ఆహ్వానం అందింది.ఉగాది పర్వదినం సందర్భంగా అనాదిగా ఏర్పాటు చేసే పంచాంగ పఠనం, కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణలు, ఉగాది పురస్కారాలు, సంగీత కార్యక్రమాలు, ఆనంద లహరి తదితర కార్యక్రమాలు ఉంటాయి . కార్యక్రమాలలో భాగంగా కవి సమ్మేళనంలో ప్రముఖ సినీ గేయరచయిత భువనచంద్రతో కలిసి బాల్ రెడ్డి తెలుగువారి ఆది పండేగ ఉగాది విశిష్టతపై కవితా పఠనం చేయనున్నారు.బాల్‌రెడ్డికి దక్కిన అరుదైన గౌరవం పట్ల నల్లగొండ జిల్లా కవులు, పుడమి సాహితీ వేదిక కార్యవర్గ సభ్యులు, పిఆర్‌టియు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు, టిపిసిసి అధికార ప్రతినిధి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, డా॥ పర్వతి సత్యనారాయణ, జిల్లా ప్ర.కార్యదర్శి కొడిదల శంకర్, గౌరవ అధ్యక్షులు కృష్ణారెడ్డి అన్ని జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## నకిరేకల్లో పెట్రోలియం డీలర్లకు కమిషన్ పెంచాలని నిరసన

నకిరేకల్, మార్చి 29, ప్రభాతవార్త:-




గత ఏడు సంవత్సరాలుగా పెట్రోల్ డీజిల్‌పై డీలర్లకు కమిషన్ పెంచకపోవడంతో ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నారు. విద్యుత్ చార్జీలు రెట్టింపు పెట్రోల్ డీజిల్ పెట్టుబడులు రెట్టింపు అలాగే బంకులు పనిచేసే వారికి జీతాలు పెరిగాయి పెట్రోల్ బంకు నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగి డీలర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే పెట్రోల్ డీజిల్‌పై కమిషన్ పెంచాలని కోరుతూ నల్లగొండ జిల్లా పెట్రోలియం డీలర్లు నకిరేకల్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు దైద రవీందర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కల్వకుంట్ల విజయ్ కుమార్ రావు, మిట్ట పూర్ణచందర్ రెడ్డి, జయం శ్రీనివాస్ వేమవరపు నరసింహులు బదుగుల నరేందర్ గజ్జల శ్రీనివాస్ భాస్కర్ విజయలక్ష్మి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## యాదగిరి కుటుంబానికి అండగా ఉంటా

-చామల కిరణ్ కుమార్ రెడ్డి

**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** యాదగిరి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటమని చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణంలోని 8వ వార్డులోని రామ్ నగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీరకాయల యాదగిరి అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ సందర్భంగా చామల ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చామలా కిరణ్ కుమార్ రెడ్డి యువసేన నాయకులు హిరక్ శ్రీను, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, సిద్దేశ్, శేఖర్, ఏడబోయిన సుధాకర్, ఎల్లయ్య, కుర్మా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిని కలిసిన తుంగతుర్తి పట్టణ నాయకులు

తుంగతుర్తి, మార్చి 29 ప్రభాతవార్త:

హైదరాబాద్ గాంధీభవన్‌లో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి జలంధర్, దేవరపు రమేష్, మాచర్ల యాకన్న, మాచర్ల రామ్, అజాద్ కాస్ట్రో, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామస్తుల గస్తీ అభినందనీయం...

-దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి: సీఐ కొండలరావు

రాజాపేట ప్రభాతవార్త:



ప్రజలు దొంగతనాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యాదగిరిగుట్ట రూరల్ సీఐ కొండల రావు అన్నారు. గురువారం రాత్రి రాజాపేట మండల కేంద్రంలో మండల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. అపరిచితుడు కనిపిస్తే సమాచారం ఇవ్వాలని, ఇంటికి తాళం వేసి ఇతర గ్రామాలకు వెళ్లాల్సి వస్తే ఇరుగుపొరుగు వారికి సమాచారం ఇవ్వాలని, ఆ సమయంలో విలువైన వస్తువులను నగదును ఇంట్లో పెట్టుకోవడం శ్రేయస్కరం కాదన్నారు. దుకాణం యజమానులు తప్పకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని చెప్పారు. మండలంలోని అన్ని గ్రామాలలో యువకులు, గ్రామస్తులు, వ్యాపారులు రాత్రి వేళలో గస్తీ చేయడం అభినందనీయమని దీంతో మండలంలో దొంగతనాలు జరగడం లేదని, మరో మూడు నెలల పాటు తప్పకుండా గస్తీ నిర్వహించాలని కోరారు. గ్రామస్తులతో గస్తీలు నిర్వహించడం, అర్ధరాత్రి వేళలో అన్ని గ్రామాలలో పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలియం నిర్వహించడం పట్ల ఎస్సై సుధాకర్ రెడ్డిని అభినందించారు. ఎలాంటి సమస్యలు వచ్చినా రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి అందుబాటులో ఉంటారని ఇతర పోలీసు సిబ్బందితో వెంటనే స్పందిస్తారని చెప్పారు. పిల్లలకి, డ్రైవింగ్ లేని వారికి వాహనాలను ఇవ్వద్దని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజాపేట ఎస్సై సుధాకర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ దేవతల ఆలయాలకు విరాళాలు అందించిన దాతలు

నార్కట్‌పల్లి, మార్చి 29 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి పట్టణ కేంద్రంలో ఐదు గ్రామ దేవదేవతల ఆలయాలను పునర్నిర్మించే కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్మాణ కమిటి సభ్యులకు దాతలు ధన రూపేణ, వస్తు రూపేణ సహాయ సహకాన్ని అందించి వారి భక్తిని చాటుకుంటున్నారు.శుక్రవారం ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులకు హైద్రాబాదులో ఉంటున్న మండలానికి చెందిన వేముల ఎల్లయ్య గౌడ్ పుష్పమ్మ దంపతులు రూ.1,00,116/-, అలుగుబెల్లి వివేకానందరెడ్డి రూ.1,00,116/- విరాళాలను అందజేశారు.కార్యక్రమంలో కమిటి సభ్యులు ఐతరాజు యాదయ్య, వేముల సత్తయ్య, రాధారపు భిక్షపతి, లింగాల రాములు,ఇడుకుళ్ళ భిక్షమయ్య, ప్రజ్ఞాపురం విజయసింహా పాల్గొన్నారు.

## వివాహానికి ఆర్థిక సహాయం


చిట్యాల, మార్చి 29, ప్రభాతవార్త:



పట్టణానికి చెందిన పాల చంద్రయ్య కూతురు వివాహానికి గుత్తా వెంకట్‌రెడ్డి చారిటబుల్ చైర్మన్ గుత్తా అమిత్‌రెడ్డి వివాహానికి రూ. 10వేలు ఆర్థిక సాయం చేశారు. గుత్తా యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు నగదును పాల చంద్రయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, టిఆర్ఎస్ నాయకులు గుండెబోయిన సైదులు, రంగా వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, శీలా సత్యనారాయణ, పోకల రాములు, చిన్నపాక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత జాబితాలో భూములు మాయం



- పట్టా అయ్యింది ఎట్టా..
- నాడు దేవాదాయ భూమి..నేడు ప్రైవేటు పట్టా
- ధరణి పోర్టల్ వచ్చాకే పెరిగిన అక్రమాలు
- తప్పుడు ఓఆర్‌సి పత్రాలతో ప్రైవేట్ పట్టాకు తెరలేపిన వైనం

**చింతపల్లి, 29మార్చి,(ప్రభాతవార్త):** నిన్నమొన్నటివరకు నిషేధిత జాబితాలో ఉన్న భూములు పట్టా భూములుగా మారుతున్నాయి. ప్రభుత్వ,అసైన్డ్,వక్ఫ్,ఇనాం ,దేవాదాయ,భూదాన్ భూముల స్వరూపమే మారిపోతోంది.కొంత మంది రెవెన్యూ అధికారులు భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి సాంకేతిక పరిజ్ఞానాన్ని అడ్డుపెట్టుకుని అడ్డగోలు వ్యవహారాలకు పాల్పడుతున్నారు. అడిగినంత ముట్టజెబితే చాలు..అప్పటివరకు పట్టా భూములుగా ఉన్నవాటిని ప్రభుత్వ నిషేధిత భూములుగా ప్రభుత్వ భూములను ప్రైవేటు పట్టా భూములుగా మారుస్తూ తప్పుడు రికార్డులు సృష్టిస్తున్నారు.జిల్లా స్థాయి అధికారులు సైతం క్షేత్రస్థాయి రికార్డులనే ప్రామాణికంగా తీసుకొని డిజిటల్ సైన్ చేస్తున్నారు.ఫలితంగా రూ.కోట్ల విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోతున్నాయి.చింతపల్లి మండల కేంద్రంలోని 160 సర్వే నెంబర్‌లోని 12 ఎకరాల 30 గుంటల భూమి 1995-96 సంవత్సరంలో ఇనాం భూమిగా ఆఫ్‌లైన్,ఆన్‌లైన్ రికార్డులలో దేవాదాయ భూమిగా నమోదు అయిన నాటి రికార్డుల్లో నిషేధిత జాబితాలో ఉన్న ఈ భూమి ప్రసుత్తం ప్రైవేటు పట్టా భూమిగా ఎలా మారించదనేది అంతు చిక్కడంలేదు.ఇట్టి భూమి చింతపల్లి శ్రీ గట్టుపతి వెంకటేశ్వర స్వామి దేవస్థాన అర్చకులు ఆదిత్యుని బుచ్చిరామయ్య పేరునుండి వారి వారసులకు పట్టా మార్పిడి జరుగతూ వచ్చింది.అయితే 1998-99లో రెవెన్యూ అధికారులు కాసులకు కక్కుర్తి పడి ముగ్గురు వ్యక్తుల పేర్లపై పట్టా చేసినప్పటికీ అది నిషేధిత జాబితాలోనే కొనసాగింది.ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి భూములకు అమాంతం రెక్కలు రావడం దానికితోడు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన "ధరణి" కొందరు భూ బకాసురులకు వరంగా మారిందనే చెప్పాలి. దీనిని అదునుగా భావించి ఒక రియల్టర్ లక్షల విలువ చేసే భూమిని అప్పనంగా అడ్డికి పావుసేరుకు 5 ఎకరాల 35 గుంటల భూమిని 2013-14లో ఆఫ్‌లైన్ రికార్డులో పట్టా అయినట్లు సృష్టించి 2015లో ఆన్‌లైన్ ప్రైవేటు పట్టా మార్పుకు అక్రమాలు చేయడంలో దిట్ట అయిన రెవెన్యూ అధికారులు సహకరించడంతో నల్లగొండ కలెక్టరేట్‌లో చక్రం తిప్పి తాయిలాలు ముట్టజెప్పి తప్పుడు ఓఆర్‌సి పత్రాలతో ప్రైవేట్ పట్టాకు తెరలేపాడు.ఇట్టి విషయంపై ఆర్‌డివో కార్యాలయంలో అధికారులను వివరణ కోరగా, చింతపల్లి 160 సర్వే నెంబర్‌పై ఇప్పటివరకు ఎటువంటి ఓఆర్సీలు జారీ చేయలేదని అధికారులు తెలిపారు. తప్పుడు ఓఆర్‌సి పత్రాలతో నిషేధిత జాబితాలో ఉన్న భూములను ప్రైవేట్ పట్టా భూములుగా చేయించుకున్న వారెవరు..? వారికి సహకరించిన అధికారులు ఎవరు..? ఇట్టి విషయంపై జిల్లా ఉన్నతాధికారులు,మండల రెవెన్యూ అధికారులు స్పందించి తప్పుడు ఓఆర్‌సి పత్రాలతో రిజిస్ట్రేషన్‌లు చేయించుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# వారెవ్వా.. హలీం



**రంజాన్ మాసంలో విరివిగా లభ్యం**

**ఏటా పెరుగుతున్న డిమాండ్**

**బీబీనగర్, మార్చి 29 ప్రభాతవార్త : పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమైందంటే చాలు.. పట్టణ కేంద్రాలతో పాటు గ్రామాల్లో సైతం మార్కెట్ సందడి వాతావరణం ఏర్పడుతుంది. రంజాన్ మాసంలో ప్రత్యేక వంటకం హలీమ్ ఏటా రంజాన్ మాసం వచ్చిందంటే చాలు హలీం ప్రత్యేకంగా తయారు చేస్తారు. దీంతో అలీమ్ సెంటర్లు బిజీగా మారుతాయి. ఇది ముస్లీంలకే కాదు.. ప్రతి ఒక్కరికీ ఫెవరేట్ డిష్ దీని రుచి చూడాలని కొందరు, కొత్తగా ట్రై చేసేవారు మరికొందరు. ఏళ్ల తరబడి సీజనల్లో అందరూ గులాం అయిపోవాల్సిందే. చికెన్(హరీష్), మటన్(హలీం)లతో చేసే ఈ వంటకాన్ని ఆరగించాలని చాలా మంది ఉవ్విళ్లురుతుంటారు.**

## హలీం.. అరబ్ దేశాల సంప్రదాయం

ఘుమఘుమలాడే రుచికలిగిన హలీం అరబ్ దేశాల సాంప్రదా యవంటకంగా ప్రఖ్యాతి. ఇరాన్, ఇరాక్, ఆఫ్ఘనిస్తాన్ తదితర ముస్లీం దేశాల నుంచి దిగుమతి చేసుకున్నప్పటికీ హైద్రాబాద్ హలీంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక స్థానం ఉంది. పరిశుభ్రమైన మాంసం, స్వచ్ఛమైన నెయ్యి, గోదుమలు, పిస్తా, కాజు, బాదం, కిస్మిస్, మిరియాలు, లంఇగాలు, యాలకులు తదితర గరం మసాల దినుసులు వేసి సుమారు 12 గంటల పాటు ఉడికించి తయారు చేయడం దీని ప్రత్యేకత. కేవలం రంజాన్ మాసంలో మాత్రమే లబ్యమయ్యే ప్రత్యేక వంటకం ఇది.

## రంజాన్ రుచులు..

రంజాన్ మాసంలో రోజా(ఉపవాసం) ఉన్న ముస్లీంలు ఇఫ్తార్ వేళల్లో తీసుకునే ఆహారం ఎంతో ప్రాధాన్యాన్ని సంతరించుకుంటుంది. ముఖ్యంగా హలీం, ఖుర్బా నికా మీఠా, కద్దూకాబీర్ తదితర వంటకాలను తినడానికి ముస్లీంలతో పాటు అన్ని వర్గాల ప్రజలు లొట్టలేస్తారు. అందుకే మండల కేంద్రంతో పాటు కొండమడుగు మెట్టు, జమీలాపేటలో ప్రత్యేక వంటకాలను తయారు చేసి దుకాణాలను ఏర్పాటు చేసుకుని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి వినియోగదారులను ఆకర్శిస్తున్నారు.



**ప్రతి ఒక్కరూ మెచ్చే హరీష్ : ఎండి.మోహిన్-బీబీనగర్**

రంజాన్ మాసం ప్రారంభం అయ్యిందంటే హలీం, హరీస్లకు ప్రత్యేకంగా తింటాం. రంజాన్ నెలలో ఈ వంటకాలు దొరకడంతో పాటు తిరిగి పెళ్లి వంటకాల్లో మాత్రమే లభిస్తాయి. దీనిని తినడానికి ముస్లీంలే కాకుండా ఇతరులు కూడా ఇష్టపడతారు.

**బాగా గిరాకీ పెరిగింది : ఎండి.అఫ్రోజ్ హోటల్ యజమాని**

రంజాన్ సీజన్లో హరీస్ తో పాటు హలీం, ఇతర వంటకాలకు బాగా గిరాకీ ఉంటుందని హోటల్ యజమాని ఎండి.అఫ్రోజ్ అంటున్నారు. ఈ రంజాన్ మాసం పూర్తి అయ్యే వరకు చాలా మంది వస్తుంటారు. స్థానికులే కాకుండా చుట్టు పక్కల ప్రాంతాల నుంచి ఇక్కడికి చాలా మంది వస్తుంటారు.



# వాటరింగ్ డే సందర్భంగా మొక్కలకు నీరు పోసిన కలెక్టర్



ప్రభాత వార్త సూర్యాపేట: వాటరింగ్ డే సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు జిల్లా సమీకృత కలెక్టరేట్ రోడ్డులో మొక్కలకు, చెట్లకు నీరు పోశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ప్రతి శుక్రవారం వాటరింగ్ డేగా నిశ్చయించుకొని మొక్కలకు, చెట్లకు నీరు పెట్టే కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాను ఒక సుందరంగా తీర్చిదిద్దాలని తెలిపారు. అధికారులు, ప్రజలు అంతా జనచైతన్యంగా కలసి చెట్లను, మొక్కలను కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. మొక్కలు నాటడమే కాదు, సంరక్షించడం కూడా అందరి బాధ్యత అని కలెక్టర్ అన్నారు. ప్రతి ఒక్కరు మొక్కకు నీరు పోసే బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

# బ్యాంక్ ఖాతాలో రూ. 7లక్షలు మాయం



**దేవరకొండ, మార్చి 29, ప్రభాతవార్త:** ఓ బ్యాంకు ఖాతా నుండి రూ.7లక్షలు మాయమైన ఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే మండలంలోని ముదిగొండ గ్రామానికి చెందిన మారుపాకుల బాలయ్య అదే గ్రామంలో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంకులో ఖాతా ఉంది. తమ ఖాతాలో రూ.7లక్షలు పొదుపు చేసుకున్నాడు. ఈనెల 28వ తేదిన తమ ఖాతా నుండి రూ.7లక్షలు మాయమయ్యాయి. బ్యాంకు మేనేజర్‌ను సంప్రదిస్తే ఆన్‌లైన్ ఫ్రాడ్ జరిగిందని ఖాతాదారునికి సమాదానం ఇచ్చాడు. తమ బ్యాంకు నుండి ఎవరి ఖాతాకు ట్రాన్స్‌ఫర్ జరిగిందో పూర్తి వివరాలు తెలుపాలని బ్యాంకు మేనేజర్‌ను బాధితుడు అడగగా సరైన సమాదానం చెప్పకపోవడంతో అనుమానం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. గత 20రోజులు క్రితం ఇదే బ్యాంకులో మరో వ్యక్తివి రూ.70వేలు మాయమైనట్లు కూడా తెలిపారు. ఖాతాలో డబ్బులు మాయ కావడంతో బాధితుడు ఏం చేయాలో తోచక లబోదిబోమంటున్నాడు. సంబంధిత అధికారులు అకస్మిక తనిఖీలు నిర్వహించి న్యాయం చేయాలని కోరుతున్నాడు.



# ప్రారంభానికి నోచుకోని ధాన్యం కొనుగోలు కేంద్రాలు



- ధాన్యం దిగుమతి చేసుకోవడానికి నిరాకరిస్తున్న మిల్లర్లు
- గ్రామాల్లో ప్రారంభానికి నోచుకోని కొనుగోలు కేంద్రాలు
- ఆగమ్యగోచరంగా మారిన రైతుల పరిస్థితి

**భువనగిరి, ప్రభాతవార్త :** ఎన్నో వ్యయప్రాయాసాలను ఎదుర్కొని గత సంవత్సరం రబీ సీజన్‌లో ధాన్యాన్ని మిల్లర్లు దిగుమతి చేసుకున్నారు. ఏడాది గడిచిపోతున్న సీఎంఆర్ ఇవ్వడం లేదని ఇటీవల ప్రభుత్వం మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యాన్ని టెండర్‌ల ద్వారా వేలం వేశారు. ఇదిలా ఉంటే 2022 -2023 రబీ పంట కాలంలో 4,04,349 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం 228 కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లుల్లో దిగుమతి చేశారు. ఇందులో ఇప్పటికే మిల్లర్లు 58 శాతం బియ్యాన్ని ప్రభుత్వానికి ఎగుమతి చేశారు. మిగిలిన 42 శాతం బియ్యాన్ని ఎగుమతి చేయడంలో తీవ్ర జాప్యం జరుగుతుందని మిల్లర్ల వద్ద ఉన్న 1,88,000ల మెట్రిక్ టన్నుల ధాన్యానికి టెండర్ వేశారు. టెండర్‌ల ద్వారా గత ఏడాది కాలం కింద హమాలీ చెల్లించి ఎన్నో వ్యయప్రాయాసాల నడుమ దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని తమకు తెలియకుండానే ప్రభుత్వం వేలం వేసిందని ప్రస్తుత యాసంగి సీజన్‌లో సదరు సమస్యను పరిష్కరించే వరకు ధాన్యాన్ని దిగుమతి చేసుకోలేమని రైస్ మిల్లర్ల అసోసియేషన్ తరుపున జిల్లా ఉన్నతాధికారుల ముందు ప్రతిపాదనలు పెట్టినట్లు తెలిసింది. కాగా .. 2022 -2023 రబీ పంట కాలంలో దిగుమతి చేసుకున్న ధాన్యాన్ని తడవకుండా అనేక కష్టనష్టాలు ఓర్చుకుని ధాన్యాన్ని గోధాములలో దిగుమతి చేసుకున్నారు. ధాన్యాన్ని దిగుమతి చేసుకున్న సందర్భంలో 15 శాతం తేమ ఉన్నప్పటికి ప్రభుత్వ అధికారుల సూచన మేరకు దిగుమతి చేసుకున్నారు. ప్రస్తుతం సదరు దిగుమతి శాతం 10 శాతం తేమ ఉండడంతో మిగిలిన 7 శాతం ధాన్యం ఎక్కడ నుంచి తెచ్చి టెండర్ ద్వారా వేలం దక్కించుకున్న వ్యక్తులకు ఎలా ఎగుమతి చేయగలుగుతామని పేరు వెల్లడించడానికి పలువురు మిల్లర్లు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి 2022 -2023 రబీ సీజన్‌లో మిగిలిపోయిన ధాన్యానికి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిర్దేశిత గడువు లోపు రైస్ మిల్లర్ల నుంచి సీఎంఆర్ తీసుకునేలా మరో అవకాశం కల్పిస్తే ప్రస్తుత యాసంగి సీజన్‌లో మిల్లర్లతో నెలకొన్న గందరగోళ సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. ఇదిలా ఉండగా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోతుండడంతో మధ్య దళారీ వ్యాపారులు అందిన కాడికి రైతుల నుంచి దోచుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉన్నతాధికారులు స్పందించి రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను రైతులు పొందేలా ఏ మేరకు మార్గదర్శకాలను జారీ చేస్తుందో వేచి చూడాల్సిందే.



# స్కాంలు చేసే కాంగ్రెస్ కావాలా.. దేశాన్ని అభివృద్ధి చేసే మోడీ కావాలా

- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- ప్రజాపాలన దరఖాస్తులు దొంగ దరఖాస్తులు
- వేల ఎకరాలలో పంటలు ఎండిపోతుంటే మంత్రులు కనీసం పరిశీలించలేదు
- ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఎంపిల ఓట్లప్పుడు దేవరకొండకు వచ్చి ఇప్పటివరకు రాలేదు
- దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్ళాలంటే నరేంద్రమోడీని మూడోసారి ప్రధానిగా ఎన్నుకోవాలి
- బిజెపి గెలవబోయే 400 సీట్లలో నల్లగొండ జిల్లా నుంచి ఒకటి
- బిజెపి ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి

**దేవరకొండ, మార్చి 29, ప్రభాతవార్త:** ఎలాంటి స్కాంలు లేకుండా నీతి నిజాయితీగా, దేశభక్తితో, సమగ్రతతో అభివృద్ధి చేసే మోడీ కావాలా, స్కాంలు చేసే కాంగ్రెస్ కావాలా ప్రజలు నిర్ణయించుకోవాలని బిజెపి నల్లగొండ ఎంపి అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని తాటికోల్ ఎక్స్ రోడ్ వద్ద ఉన్న పిపిఆర్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బిజెపి నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రస్తుతం దేశం మొత్తం మోడీ రావాలి బిజెపి గెలవాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. అబద్ధపు మాటలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, 6 గ్యారెంటీలలో ఒక్కదానిని కూడా పూర్తిగా అమలు చేయలేదని ఆరోపించారు. ప్రజా పాలన దరఖాస్తులు దొంగ దరఖాస్తులని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాంల పార్టీని అని అన్నారు. జిల్లాలో వేల ఎకరాలలో పంటలు ఎండిపోతే మంత్రులు కనీసం పరిశీలించలేదని విమర్శించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎంపి ఓట్లప్పుడు దేవరకొండకు వచ్చి ఇప్పటి వరకు రాలేదన్నారు. రోజురోజుకు బిఆర్‌ఎస్ పార్టీ కనుమరుగైపోయే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది అన్నారు. కాంగ్రెస్ బిఆర్‌ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ప్రజలు మోడీ చేసిన అభివృద్ధిని చూసి 3వ సారి బిజెపిని గెలిపించాలన్నారు. దేశ ప్రజలు బిజెపి వైపు చూస్తున్నారని వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి గెలవబోయే 400 ఎంపి సీట్లలో నల్లగొండ జిల్లా నుంచి ఒకటి ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కోదాడ నుండి దేవరకొండ మీదుగా జెడ్చర్ల వరకు జాతీయ రహదారిని నరేంద్రమోడీ వేయడం జరిగిందన్నారు. 500 సంవత్సరాల హిందువుల కల అయోధ్యలో రామ మందిరం నిర్మాణం కేవలం బిజెపితోనే నరేంద్రమోడీ కటోర శక్తి, అంకుటిత దీక్ష ద్వారానే సాధ్యమైందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి మరింత అభివృద్ధిలో దూసుకు వెళ్ళాలంటే మూడవ సారి కూడా ప్రధానిగా ఎన్నుకోవాలని వచ్చే ఎన్నికలలో బిజపి కైవసం చేసుకోవాలని ప్రజలు ఒకసారి బిజెపిని ఆదరించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కర్నాటి సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమోని రాములు, నియోజకవర్గ కన్వీనర్ ఏటి కృష్ణ, వనం నరేందర్‌రెడ్డి, వసుకుల సుదాకర్, నరసింహారావు, గుండాల అంజయ్య, సాంబశివుడు, రెడ్డి శంకర్, తిరుపతి గౌడ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# ఠాణాలో ఫిర్యాదు చేసి..ఐదురోజులైనా పట్టించుకోని పోలీసులు

## -బాధితురాలి అరోపణ

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త

మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఐదురోజులు గడిచినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, నిందితులపై ఎఫ్‌అర్ఐ నమోదు చేయడం లేదని మిర్యాలగూడ మండలం కొత్తసామ్యతండాకు చెందిన ఓగిరిజన యువతి ధనావత్ జ్యోతి అరోపించారు. శుక్రవారం స్థానిక అమరవీరులసూప్థం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అమె మాట్లాడుతూ ఈనెల 25న హోలీపండుగ సందర్భంగా అకారణంగా తనపై ధనావత్ చందు, సైదా, కుమార్, వనితతో పాటు పలువురు తనపై ఘర్షణపడి దాడి చేశారని, ఈ విషయమై నిలదీయడంతో వారు మిర్యాలగూడ నుండి కొందరు దుండగులను పిలిపించి తమపై కర్రలు, రాళ్లతో తీవ్రంగా దాడి చేయడంతో తలకు, చేతులుకు గాయాలయ్యాయని, తమ కేకలు విని గ్రామస్తులు అక్కడికి చేరుకోవడంతో దుండగులు కారు వదిలి వెళ్లిపోయారన్నారు. గాయాలపాలైన తనను అసుపత్రికిలో చేర్పించి చికిత్స చేయించారని తెలిపారు. ఈ విషయమై అదే రోజు మిర్యాలగూడ రూరల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినప్పటికీ నేటి వరకు ఎలాంటి



ఎఫ్‌అర్ఐ నమోదు చేయలేదని, తమనే బెదిరిస్తున్నారని అవేదన వ్యక్తం చేసింది. గ్రామంలో ధనావత్ చందు తమపై బెదిరింపులకు పాల్పడుతున్నాడని, అతని వల్ల తనకు ప్రాణహాని ఉందని, తమ కుటుంబానికి న్యాయం చేయకపోతే జిల్లా ఎస్‌పికి పిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అమె వెంట ధనావత్ సైదా, మంగాలున్నారు. ఈ విషయమై మిర్యాలగూడ రూరల్ ఎస్ఐ నరేష్‌ను వివరణ కోరగా హోలీ పండుగ రోజు ఘర్షణ పడిన మాట వాస్తవమేనని, ఇరువర్గాల వారు మాట్లాడు కుంటామని చెప్పారన్నారు. లేని పక్షంలో ఇరువర్గాలపై కేసు నమోదు చేస్తామన్నారు.

# అధైర్య పడొద్దు..అండగా ఉంటాం, మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

## నియోజకవర్గస్థాయి బిఅర్ఎస్ కార్యాలయం ప్రారంభం

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త

అధికారం శాశ్వతం కాదని..పార్టీ పటిష్టతకు కార్యకర్తలే బలమని, వారికి అన్ని విధాలా అండగా ఉంటామని అధైర్య పడవద్దని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శుక్రవారం స్థానిక రెడ్డికాలనీలో పార్టీ నియోజకవర్గస్థాయి కార్యాలయాన్ని నల్లగొండ పార్లమెంట్ పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు తిప్పన విజయసింహారెడ్డి, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్‌తో ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల్లో గెలుపు, ఓటములు సహజమని, నియోజకవర్గంలో పార్టీ పటిష్టత కొరకు తన శక్తివంచన లేకుండా కృషి చేయడంతో పాటు పార్టీ కార్యాలయంలో అందరికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలుస్తానన్నారు. నియోజకవర్గంలో పార్టీ సంస్థగా పటిష్టంగా ఉందని, రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు పార్టీ శ్రేణులు సమిష్టిగా పనిచేయాలన్నారు. అనంతరం పార్టీ లోక్‌సభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, టిఅర్ఎస్ అధినేత కె.చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో రాష్ట్రంలో పార్టీ బలంగా ఉందని, కాంగ్రెస్ పార్టీ అరాచకాలు అగడాలను అరికట్టడంలో పార్టీ శ్రేణులకు అండగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంస్ చైర్మన్ నారాయణరెడ్డి, నల్లగొండ జిల్లా మాజీ రైతు బంధు అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రదానకార్యదర్శి బోగవెల్లి వెంకట రమణచౌదరి(బాబి), వైస్ఎ ంపిపి అమరావతి సైదులు, బిఅర్ఎస్ మండల





పార్టీ అధ్యక్షులు సైదులు యాదవ్, పాలుట్ల బాబయ్య, కరుణా కర్‌రెడ్డి, అలగడప పిఎసిఎస్ చైర్మన్ వెలి శెట్టి రామకృష్ణ,నాయకులు పునాటి లక్ష్మిన ారాయణ, ధనావత్ చిట్టిబాబ ునా యక్, సంపత్, నామిరెడ్డి యాద గిరి రెడ్డి, అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, వింజం శ్రీధర్, సంక్రాంతి లక్ష్మణ్‌రావు,సాధినేని శ్రీనివాస్‌రావు, ఎండి షాయబ్, ఎంపిటిసి సుజాతబాలునాయక్, మాజీ తాజా సర్పంచులు చౌగాని బిక్షంగౌడ్, పాశం నర్సింహ్మారెడ్డి, ఎలకాని సుజాతరమణ,బోగబోయిన రాజుయాదవ్, ధనావత్ సైదానాయక్, భాణావత్ లలితాసక్రునాయక్, కౌన్సిలర్లు, వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

నేరేడుచర్లటౌన్ మార్చి 29 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం, పట్టణంలో గుడ్ ఫ్రైడేని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. నేరేడుచర్ల మునిస్పాల్టీ పరిధిలోని రామాపురంలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు నిర్వహించారు. ఏసుక్రీస్తు సిలువను మోసే కార్యక్రమం నేరేడుచర్ల నుండి శాంతినగర్ మీదుగా రామాపురం గ్రామంలో 14 స్థలాల సిలువ మార్గాన్ని క్రైస్తవసోదరులందరు ఉపవాస దీక్షతో భక్తి ప్రవత్తులతో శాంతియుతంగా నిర్వహించారు. చరిచ్ఛ ఫాదర్ సాగర్‌రాజు యేసుక్రీస్తు మానవాళి పాపాల కొరకు తన రక్తాన్ని చిందించి కల్వరిలో శిలువపై తన ప్రాణాలు అర్పించాడని దానికి చిహ్నంగా మనం గుడ్ ఫ్రైడే వేడుకను జరుపుకుంటున్నామని పవిత్రమైన ఈ శుక్రవారంనుండి అందరు సోదర ప్రేమ కలిగి ఉండాలని, శాంతియుతమైన జీవితాన్ని జీవించాలని, ఒకరికొకరు సహాయం చేసుకోవాలని, ఏసుక్రీస్తు చూపిన శాంతియుత మార్గంలో జీవించాలని తెలిపారు. మండలంలోని దిర్శించర్ల గ్రామంలో చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, క్రైస్తవ గుడి పెద్దలు చింతమల్ల సైదులు, వేముల ఫ్రాన్సిస్, పాశం లూకాస్, గండమల్ల పాపయ్య, కొమ్మారెడ్డి ప్రకాశ్‌రెడ్డి, పసల బర్ధలోము, కొదమగుండ్ల బాలస్వామి, కొదమగుండ్ల శ్రీను, వేముల రవి, వేముల వినోద్, రామాపురం క్రైస్తవులు పాల్గొన్నారు.

# క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలి

## ఎమ్మెల్యే బిఎల్అర్

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



గుడ్‌ఫ్రైడే వేడుకలను శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా క్రిష్టియన్లు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో పరిశుద్ధాత్మ అగ్నిమినిస్ట్రీస్‌చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనలకు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) ముఖ్యఅతిధిగా హాజరుకాగా ఫాస్టర్లు దీవెనలు చేశారు. ప్రార్ధనల అనంతరం ఎమ్మెల్యే గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి క్రీస్తు చూపిన మార్గంలో పయనించాలని కోరారు.




# ఘనంగా టిడిపి అవిర్భావ దినోత్సవ వేడుకలు

మిర్యాలగూడ,మార్చి 29 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ 42వ అవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం మిర్యాలగూడలో ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు స్థానిక పార్టీ కార్యాలయంలో టిడిపి జెండా అవిష్కరించి నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ పేదలు బడుగు బలహీనవర్గాల అభివృద్ధి కాంక్షిస్తూ స్వర్గీయ నందమూరి తారక రామారావు పార్టీ స్థాపించినట్లు పేర్కొన్నారు. 2లకే బియ్యం, ఎస్‌సి,ఎస్‌టి,బిసిలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఎన్టీఅర్ స్ఫూర్తితో చంద్రబాబునాయకుడు సారధ్యంలో రెండు తెలుగు రాష్ట్రాల్లో పార్టీ ప్రజలకు రాజకీయంగా అందుబాటులో సాగుతుందన్నారు. టిడిపి పట్టణ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు నసీరొద్దీన్‌బాబా, చిలుకల వెంకన్నయాదవ్, అనంతరాములు, చవల వెంకటేశ్వర్లు,ప్రభాకర్, సత్యనారాయణ, కాంతాచారి, వెంకట్‌రెడ్డి, నవీన్, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# గాదరి అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

## :రామలింగయ్యయాదవ్

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిపై గాదరి కిషోర్ అనుచితవ్యాఖ్యలు మానుకోవాలని పిసిసి నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, మిర్యాలగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తలకొప్పుల సైదులు, ఎస్సీసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానికకాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ దొంగనోట్లు, ఇసుకదందా చేసి ప్రజల వ్యతిరేకత కూడ గట్టుకున్న కిషోర్ కాంగ్రెస్ అభ్యర్థి గురించి మాట్లాడడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు నాగార్జున, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, వెంకటేశ్వర్లు, ఎన్ఎస్‌యు, యువజన కాంగ్రెస్ నాయకులున్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మిర్యాలగూడ, మార్చి 29 ప్రభాతవార్త



మిర్యాలగూడ మండలంలోని నందిపాడ్ సబ్‌స్టేషన్ పరిధిలో ఈనెల 30న శనివారం ఉదయం 9గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు మిర్యాలగూడ మండల విద్యుత్ ఎఇ అమంసింగ్‌నాయక్ తెలిపారు. శుక్రవారం స్థానికంగా అయన మాటాడుతూ 33/కెవి విద్యుత్ లైన్ కింద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించేందుకు మిర్యాలగూడ మండల సబ్‌స్టేషన్ పరిధిలోని చిల్లాపురం, చిల్లాపురంతండా, శాంతినగర్, ఐలాపురం, కుంటకిందితండా, వాటంట్యాంక్‌తండా, నందిపాడ్, రవీంద్రనగర్ గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ గృహ, వాణిజ్య వినియోగదారులు, రైతులు విద్యుత్ సిబ్బందికి, అధికారులకు సహకరించాలన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత,

## తప్పించుకునే క్రమంలో ట్రాక్టర్ పల్టీ

ఆత్మకూర్(ఎస్),29మార్చి,(ప్రభాతవార్త):

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని స్టేషన్‌కు తరలిస్తుండగా, తప్పించుకునే క్రమంలో ఇసుకతో సహ ట్రాక్టర్‌ను డ్రైవర్ పల్టీ కొట్టించిన సంఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన జటంగి ముత్తయ్యయ ఇసుక అక్రమంగా తరలిస్తుండగా బోరింగ్ తండా వద్ద పోలీసులు అడ్డుకున్నారు.ఎలాంటి అనుమతులు లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్‌ను స్టేషన్‌కు మళ్లించారు.కేసునుండి తప్పించుకోవాలనుకున్న డ్రైవర్ ముత్తయ్య ఆత్మకూరు సమీపంలో ట్రాక్టర్‌ను చాకచక్యంగా పల్టీ కొట్టించి దూకేశాడు.ఇసుక నేలపాలు కావడమే కాకుండా ట్రాక్టర్ బాగా ధ్వంసం అయ్యింది.ఇదే ట్రాక్టర్ గురువారం ఇసుక తరలిస్తుండగా నూతనకల్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు తెలిసింది.ఆత్మకూర్ పోలీసులు కేసు



నమోదు చేసి రెవెన్యూ అధికారులకు పంపినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

తీవ్రస్థాయిలో ఇసుక దందా:

మండలంలో ఇసుక దందా తీవ్రస్థాయికి చేరుకుంది.అధికారులకు దడ పుట్టిస్తున్న ఈ ఇసుక దందాను అరికట్టడంలో అధికారుల చెయ్యిదాటిన పరిస్థితి ఏర్పడింది.ప్రతి రోజు నూతనకల్,ఆత్మకూరు మండలాల్లో ఇసుక ట్రాక్టర్లపై కేసులు నమోదు అయినప్పటికీ కేసులు వేయకుండా తిరిగి దందా కొనసాగిస్తున్నారు.ఉన్నతాధికారులు ఈ ఇసుక దందాపై కఠిన చర్యలు తీసుకోనట్లైతే ఇదంతా ప్రమాదకరంగా మారే అవకాశం ఉంది.అంతర్గతంగా రాజకీయాల అండకూడా పనిచేస్తుందనే విమర్శలు తలెత్తుతున్నాయి.

# రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

తుంగతుర్తి, మార్చి 29 (ప్రభాతవార్త):

మండలంలోని పలు గ్రామాల్లో ఎండి పోయిన పంటపొలాలను పరిశీలించి రైతులకు వెంటనే నష్ట పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. మండలంలోని వెలుగుపల్లి, సింగారం తండా, మొండికుంట తండాల గ్రామాల్లో ఎండిపోయిన పంటపొలాలను శుక్రవారం మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన నిర్లక్ష్యం వల్లనే వ్యవసాయం సంక్షోభంలోకి వెళ్లింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కాళేశ్వరం ఎస్సారెస్పీ ఆయకట్టు ఎడారిలా మార్చారని విమర్శించారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలతో రైతులు బోరున విలపిస్తున్నారు. ఎండిపోయిన పంట పొలాలను ఏ ఒక్క మంత్రి ఎమ్మెల్యే వెళ్లి పరిశీలించాలన్నా సోయి కూడా లేదని అన్నారు. మంత్రులకు దమ్ముంటే రైతుల వద్దకు వెళ్లి ఎండిపోయిన పంట పొలాల వివరాలను తెలుసుకోవాలని కోరారు. ప్రకృతి తెచ్చిన కరువు కంటే కూడా పాలకుల నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యం వల్లనే ఎక్కడికి అక్కడ పంటలు ఎండిపోయాయి. కేసీఆర్ మీద కోపంతో రైతులకు నేడు సాగునీరు, తాగునీరు ఇవ్వకుండా చేస్తున్నారని అన్నారు. ఎస్సారెస్పీ ఫేజ్ 2 కింద నీళ్ల ఇస్తామని చెప్పి పంటలు సాగు చేసుకోమని రైతులకు చెప్పి మోసం చేసింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. 15రోజుల పూర్తిస్థాయిలో ఎస్సారెస్పీ కాలువలు నీళ్ల రాకపోవడంతో పంటపొలాలు వెనుకబడి నేడు రైతులు తీవ్ర నష్టాన్ని చవిచూశారని తెలిపారు. సుమారు తుంగతుర్తి మండలంలో వేల ఎకరాలు నష్టపోయిన ప్రతి రైతు ఎకరాకు రూ.25వేలు ప్రభుత్వం ఇచ్చే విధంగా కృషి చేయాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేశారు. నేడు ఏ గ్రామానికి వెళ్లిన ఎండిపోయిన పంట పొలాలు, చెరువులు, కుంటలు కనిపిస్తున్నాయి.



ఎండిపోయిన పలువురు రైతుల కుటుంబాలతో ముచ్చటించారు. ఎకరాకు రూ.25వేల నుండి రూ.30వేలు నష్టపోయినట్లు తెలిపారు. గత బీఆర్ఎస్ పాలనలో రైతులను రారాజు చేసిన ఘనత కేసీఆర్‌దే అనానరు. తక్షణమే జిల్లా మంత్రులు ఎండిపోయిన పొలాలను పరిశీలించి రైతులకు నష్ట పరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులకు ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీ, 500బోనస్, రైతు భరోసా నేటి వరకు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస బీఆర్ఎస్పీ జిల్లా కోఆర్డినేటర్ కల్లెట్లపల్లి శోభన్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, ఎంపీటీసీ కవిత, ఎస్ఐ రజాక్, సోమశేఖర్‌గౌడ్, సురేష్‌గౌడ్, కొర్లపల్లి ఉప్పలయ్య, రఘునందన్‌రెడ్డి, శంకర్‌నాయక్, మామిడి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసు నమోదు

కొండమల్లేపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త):

కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం ఓ వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు చేశామని ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఎస్ఐ రామ్మూర్తి తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన కంచర్ల ప్రభాకర్‌రెడ్డి కుమారుడు కంచర్ల మధుకర్‌రెడ్డి వయస్సు 33, మార్చి 13వ తేదీ నాడు ఉదయం 5గంటలకు ఇంట్లో నుండి ఇంట్లో వాళ్లకు చెప్పకుండా వెళ్లాడు. ఇంత వరకు తిరిగి ఇంటికి రానందున పోలీసులను ఆశ్రయించాడు. మిస్సయిన కుమారుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. మిస్సయిన వ్యక్తి ఎవరికైనా కనిపించినచో కొండమల్లేపల్లి ఎస్ఐ చరవాణి నెంబర్ 8712670226, సీఐ కొండమల్లేపల్లి చరవాణి నెంబర్ 8712670157కి ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.



# యాస శంభారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

నూతనకల్,29మార్చి,(ప్రభాతవార్త):

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాస శంభారెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. శుక్రవారం ఆయన మృతదేహానికి పార్టీ జెండాకప్పి ఎమ్మెల్యే శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించారు.నివాళులర్పించినవారిలో రాష్ట్ర నాయకులు జెన్నారెడ్డి,వివేకరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు నాగం సుదాకర్‌రెడ్డి, తుంగతుర్తి మార్కెట్ కమిఇ ఛైర్మన్ తీగల గిరిధర్‌రెడ్డి,మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వరం చంద్రకళవెంకన్న, పిఏసిఎస్ ఛైర్మన్ నాగం జయసుధ సుధాకర్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు బోడ్డుపల్లి అంజయ్య, మాజి ఎంపిటిసి పుల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇమ్మారెడ్డి మల్లారెడ్డి,యాస మల్లారెడ్డి,తీగల మల్లారెడ్డి,బండారు లింగారెడ్డి, చురుకంటి చంద్రారెడ్డి, పూజల కోటయ్య, నెల్లుట్ల మహేష్, మద్దెల సురేందర్,తదితరులు ఉన్నారు.



# సూర్యాపేట వార్త

మెతే, పెన్‌పహాడ్, సూర్యపేట,ఆత్మకూర్,

## రూ.2.50 లక్షలు పట్టివేత

ఆత్మకూర్(ఎస్),29మార్చి,(ప్రభాతవార్త):



ఎంపి ఎన్నికల కోడ్‌లో భాగంగా శుక్రవారం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా, ఆత్మకూరు,నెమ్మికల్ గ్రామాల మధ్యలోగల రోడ్డుపై ట్రాలీ ఆటోను తనికీ చేశారు.మద్రిపెడ బంగ్లాకు చెందిన బోయిని మల్లేష్ అనే వ్యక్తి వద్ద నుండి 2.50 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.స్వాధీనం చేసుకున్న నగదును జిల్లా గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థిని కలిసిన తుంగతుర్తి పట్టణ నాయకులు

తుంగతుర్తి, మార్చి 29 (ప్రభాతవార్త):

హైదరాబాద్ గాంధీభవన్‌లో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ నాయకులు భువనగిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా పనిచేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు యువజన కాంగ్రెస్ నాయకులు పెద్దబోయిన అజయ్‌కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా స్టేట్ కోఆర్డినేటర్ కొండరాజు, ఎస్సీ సెల్ నాయకులు మాచర్ల అనిల్, బొంకూరి జలంధర్, దేవరపు రమేష్, మాచర్ల యాకన్న, మాచర్ల రామ్, అజాద్ కాస్ట్రో, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమి ఉత్సవ కమిటీ ఎన్నిక

కొండమల్లేపల్లి, మార్చి 29 (ప్రభాతవార్త):



మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర దేవాలయంలో శ్రీరామ నవమి పండుగ సందర్భంగా ఆలయంలో జరిగే ఉత్సవాలను కమిటీ సభ్యులుగా పసునూరి యుగేందర్‌రెడ్డి, మైల బుచ్చిరెడ్డి, నీల లక్ష్మయ్యను దేవాలయ మాజీ కార్యదర్శి నీల లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. శ్రీరామ నవమి కళ్యాణంతో పాటు అన్నదాన కార్యక్రమం, పాత ఊరిలోని అభయ ఆంజనేయ స్వామి దేవాలయం నుడి తేరు లాగే కార్యక్రమాలు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా తెలిపారు.

# రాబోయే పార్లమెంట్ ఎన్నికలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:

ట్రాన్స్ పోర్ట్ కార్మికులు రాబోయే పార్లమెంట్ ఎన్నికలు బీజేపీకి తగిన గుణపాఠం చెప్పాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్(సిఐటియు) ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకి సిఐటియు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కల్లూరి మల్లేశం మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటమి కోసం ప్రతి కార్మికుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రవాణా రంగ కార్మికులకు మేనిఫెస్టోలో ప్రకటించినవి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గురు రాఘవేంద్ర ఆటో యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు బోయిన సత్తయ్య, గుండెబోయిన



బలరాం, గౌరవ అధ్యక్షులు కట్కూరి వెంకటేశం, సభ్యులు కొక్కొండ పోచయ్య, దొమ్మట వెంకటేశం, గుండెబోయిన రమేష్, పుల్లల భాస్కర్, సోమల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## -సిపిఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు

గుండాల ప్రభాతవార్త:

ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గుండాల మండల కేంద్రంలో పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో దళారులను ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని, ప్రభుత్వం మద్దతు ధర కల్పించి పీఏసిఎస్, ఐకేపీ సెంటర్ల ద్వారా ధాన్యం కొనుగోళ్లు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలని కోరారు. ఆరుకాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, భూగర్భ జలాలు అడుగంటి, నీటి ఎద్దడితో కొంత భాగం పంటలు ఎండిపోయాయని, దానికి తోడు వరి కోతలు ప్రారంభమైనా ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో దళారులు రంగంలోకి దిగి కేవలం రూ.1900లకే క్వింటాలు ధర చొప్పున తరుగు, హమాలి, కమిషన్ పేరుతో, దాదాపు రూ.400 తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులు అకాల వర్షాలు పడితే మరింత నష్టం కలిగిస్తాయి భయంతో దళారులకు తక్కువ ధరకే అమ్ముతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గుండాల మండల పరిధిలోని వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్ని బ్యాగులు, లారీల కొరత లేకుండా, మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, ధాన్యం అమ్మిన రైతుల ఖాతాల్లో వెంటనే డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఎంపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఎంపీ అభ్యర్థిని మెజార్టీతో గెలిపించాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ అన్నారు. శుక్రవారం యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని బీజేపీ మండల పార్టీ కార్యాలయంలో బీజేవైఎం పూర్తి కమిటీని నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. బీజేవైఎం మండల అధ్యక్షులు కానుగంటి భాస్కర్ యాదవ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క ఓటర్లకు తెలియజేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్, జిల్లా నాయకులు కందుకూరి చిన్న చలమయ్య, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మేకల శ్రీను, ఆకుల సైదులు, భీమరి కుమార్, గోనె కృష్ణ, మాలోతు రమేష్ నాయక్, వాకుడోత్ సాయికుమార్ నాయక్, ఆకుల భాస్కర్, చాంద్ పాషా, రామావత్ బద్రు, ధరావత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్ట వాసవి సత్రం పాలకవర్గ సభ్యులు బుస్సా విశ్వనాథం మృతి

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట మండలం యాదగిరిగుట్ట శ్రీ వాసవి నిత్యాన్న సత్రం, లోటస్ టెంపుల్ పాలకవర్గ సభ్యులు బుస్సా విశ్వనాథం మృతి చెందారు. శుక్రవారం ఆయన అంత్యక్రియలను భువనగిరిలో నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘానికి, వాసవి వ్రతం లోటస్ టెంపుల్‌కు ఆయన ఎనలేని సేవలు అందించారు. ఆయన మృతి పట్ల వాసవి సత్రం లోటస్ టెంపుల్ పాలకవర్గం సంతాపం తెలియజేశారు. రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు సంతాపం తెలిపారు.

# గిరిజనుల అభివృద్ధికి కేంద్రం పెద్ద పీట


భువనగిరి ప్రభాతవార్త:



జాతీయ ఎస్టీ కమిషన్ నెంబర్ జాట్రోత్ హుస్సేన్ నాయక్ వరంగల్ పర్యటనకు వెళుతూ మార్గమధ్యంలో న్యూ వివేరా హోటల్‌లో హాలో బీజేపీ రాష్ట్ర, జిల్లా, గిరిజన మోర్చా నాయకులు అజ్మీర్ కిషన్ నాయక్ ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులహక్కుల అభివృద్ధికి తోడ్పడుతానని, గిరిజనులకు ఏవైనా సమస్యలు ఉంటే ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకురావాలని విలేకరులను కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్య శ్రీను నాయక్, భువనగిరి పట్టణ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పట్టణ అధ్యక్షులు బలరాం, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, భూక్య నరేష్ నాయక్, మాలోత్ రమేష్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, నరసింహ చారి, యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు సత్యం తదితరులు పాల్గొన్నారు.

# మొక్కులు చెల్లించుకున్న చాట్లపల్లి అమూల్య

రాజాపేట ప్రభాతవార్త:



రాజాపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ చాట్లపల్లి సిద్ధు సునీతల కూతురు ఎంబిబిఎస్‌లో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణురాలు కావడంతో శుక్రవారం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసి ంహస్వామి వారిని తల్లిదండ్రులతో కలిసి దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రధాన ఆలయంలో స్వయంభుల దర్శనం, గోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేసి ప్రధాన ఆలయంలో ముఖమండపంలో సువర్ణ పుష్పార్చన మూర్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పరిధిలోని శివాలయాన్ని దర్శించుకుని పూజలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఉత్తమ శ్రేణిలో పాసైన అమూల్యను ప్రత్యేకంగా అభినందించారు. సత్కరించారు. శ్రీ స్వామివారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, జీవితంలో మరిచిపోలేని రోజుగా గుర్తుండిపోతుందని అమూల్య, వారి తల్లిదండ్రులు అన్నారు.




# బహదూర్ పేటలో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

ఆలేరు ప్రభాతవార్త:



క్రీస్తు యేసు ప్రేమ స్వరూపి అని సర్వపాపాల విముక్తి కోసం అయన శిలువలో మరణించి తిరిగి పునర్ధుడయాడని, యేసు ఇరు హృదయ దేవాలయం చర్చ్ ఫాదర్ విజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు పురస్కరించుకొని, ఆలేరు మున్సిపల్ 6వ వార్డు కమ్మగూడెం, బహదూర్ పేటలో చర్చ్ ఆధ్వర్యంలో యేసు క్రీస్తు సిలువ సన్నివేశాలు, ప్రదర్శిస్తూ క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు జ్ఞాపకం చేసుకుంటూ ప్రార్థన మందిరంలో ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదని పిలిఫ్, బాలస్వామి, జోసఫ్, మధను, బంధానందం మారయ్య, ప్రేమ్, జోసఫ్, రాయప్ప తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం

భువనగిరి రూరల్, ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబోయిన రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం హనుమపురం గ్రామ పరిధిలోని వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ చేశారు. ఆ తరువాత తెలుగుదేశం పార్టీ కోసం 42 సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్ నాయకులు ఏనుగు లింగారెడ్డి, బాల మల్లయ్య, బోయిని బిక్షపతి, కొత్తపెల్లి నాగయ్యలను పార్టీ కార్యకర్తల సమక్షంలో శుక్రవారం అధ్యక్షులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి రేగు బీరప్ప, మండల నాయకులు ధనంజయ గౌడ్, హనుమపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఉడత నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల అవగాహన -ఉచితంగా వైద్య పరీక్షలు

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



సంపూర్ణ హెచ్ఐవి ఎయిడ్స్ అవగాహణ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం స్కిడ్ స్వచ్ఛంద సంస్థ వారు భువనగిరి బస్టాండ్‌లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ప్రాజెక్టు మేనేజర్ భాను కుమార్ మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా, మండలాల్లో, గ్రామాల్లో హెచ్ఐవి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తామని అన్నారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు.

# ఎక్సైజ్ శాఖ, టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్, డిటిఎఫ్ పోలీసుల సంయుక్త దాడులు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త





ఎంపి ఎన్నికల సందర్భంగా సారా నిర్మూలనకై ప్రత్యేక డ్రైవ్ చేయాలని ఆదేశాలతో శుక్రవారం సూర్యాపేట జిల్లా ఎక్సైజ్ అధికారి లక్ష్మనాయక్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలోని మఠంపల్లి, పాలకీడు మండలాల్లో పలు గ్రామాలలో హైద్రాబాద్ స్టేట్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్‌తోపాటు నల్లగొండ ఎన్‌ఫోర్స్‌మెంట్, సూర్యాపేట డిటిఎఫ్, కోదాడ, హుజూర్‌నగర్ ఎక్సైజ్ సిబ్బందితో కలిసి సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 40 లీటర్ల సారాతోపాటు 40 కేజీలబెల్లం, సారా తయారీకి ఉపయోగించే గ్యాస్‌స్టౌవ్, సిలిండర్‌ను స్వాధీనం చేసుకున్నారు. భీల్యానాయక్‌తండాకు చెందిన ధరావత్ సేవ్య, ధరావత్ పికి, బాణోతు సక్రిలను అరెస్ట్ చేశారు. అదే తండాకు చెందిన బాణోతు బికారి నుండి 40కిలోల బెల్లం, గ్యాస్‌స్టౌవ్, సిలిండర్‌ను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. మంచ్యాతండాకు చెందిన భూక్య సైదా, కొత్తతండాకు చెందిన బాణోతు మార్వాడిల వద్ద సారా కలిగి ఉన్నందున వారిని అరెస్ట్ చేశారు. అదేవిధంగా మఠంపల్లి మండలంలోని భీల్యానాయక్‌తండా, పాత దొనబండతండా, కొత్తతండా, లాలితండా, మంచ్యాతండా, మీగడంపాడుతండాలతోపాటు పాలకీడు సివిల్ ఎస్ఐతో కలిసి బెట్టె తండాలో విస్తృతంగా దాడులు నిర్వహించి సుమారు 750 లీటర్ల బెల్లంవాష్‌ను ధ్వంసం చేశారన్నారు. ఈ దాడుల్లో జిల్లా ఎక్సైజ్ అధికారులు లక్ష్మనాయక్, ఎక్సైజ్ సిఐలు నాగార్జునరెడ్డి, చంద్రశేఖర్, రాకేష్, మల్లయ్య, వెంకన్నలతోపాటు, ఎస్ఐలు దివ్య, గోవర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం

### టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త



పేద, బడుగు వర్గాల సంక్షేమం కోసం ఏర్పాటైన పార్టీ తెలుగుదేశం పార్టీ అని తెలుగుదేశం పార్టీ నల్లగొండ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ నియోజ కవర్గ ఇంఛార్జ్ మండవ వెంకటేశ్వర్లుగౌడ్ అన్నారు. తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హుజూర్‌నగర్‌లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ద్వారానే సామాజిక న్యాయం అమలు జరిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ వర్గాలను చట్టసభలలోకి పంపించిన ఘనత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్‌టిఆర్‌కు దక్కిందన్నారు. కేవలం కొన్ని వర్గాల చేతుల్లోనే ఉన్న రాజ్యాధికారంను అణగారిన వర్గాలకు అందేలా కృషి చేసిన నాయకుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. ఎన్‌టిఆర్ ఆశయస్ఫూర్తితో చంద్రబాబునాయుడు సైతం పేద ప్రజల పక్షాన పోరాడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన తెలుగు ప్రజలందరికీ తెలుగుదేశం ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొమ్మగాని వెంకటేశ్వర్లుగౌడ్, పట్టణ గౌరవ అధ్యక్షులు తమ్మిశెట్టి రాములు, గరిడేపల్లి,మేళ్లచెరువు మండల పార్టీల అధ్యక్షులు కీసరి నాగయ్య, భుక్యా బాలాజీనాయక్, గరిడేపల్లి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లుగౌడ్, టిఎన్‌టియుసినాయకులు చల్లా రామకృష్ణ, టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కస్తాల మహేష్, తెలుగు యువత నాయకులు గునుగుంట్ల తరుణ్‌గౌడ్, కీసరి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టపల్లిలో జరిగే ఎన్నికల సంయుక్త సమావేశాన్ని విజయవంతం చేయాలి

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ నియోజకవర్గపరిధిలోని మట్టపల్లిలో నేడు జరిగే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మట్టపల్లిలో జరిగే పార్లమెంట్ ఎన్నికల సమీక్ష సమావేశానికి ఏఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఏఐసిసి సెక్రటరీ రోహిత్‌చౌదరి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల, సివిల్ సప్లయ్‌శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఆర్‌అండ్‌బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, పిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌గౌడ్, పలువురు ఎమ్మెల్యేలు ముఖ్య అతిథులుగా రానున్నట్లు తెలిపారు. కావున ఈ సమావేశానికి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంపిపి గూడెపు శ్రీనివాస్, సాముల శివారెడ్డి, గెల్లి రవి, జక్కుల మల్లయ్య, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, కోతి సంపత్‌రెడ్డి, కస్తాల శ్రావణ్, చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, రవినాయక్, గల్లా వెంకటేశ్వర్లు, ముశం సత్యనారాయణ, ఎడవెల్లి వీరబాబుతోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా మట్టపల్లిలో జరిగే నల్లగొండ పార్లమెంట్ ఎన్నికలసమీక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ అనిత, పట్టణ పార్టీ మహిళ అధ్యక్షురాలు చప్పిడి సావిత్రి, శ్రావణి, పలువురు మహిళ నాయకులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

హుజూర్‌నగర్‌టౌన్, నేరేడుచర్లటౌన్, హుజూర్‌నగర్‌రూరల్

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం బిసి సెల్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్‌కె.అలీలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శ్రీనివాస్, ఎలుక వెంకటేశ్వర్లు, అంజి, సత్యనారాయణచౌదరి, అయిల వెంకన్న, సురేష్, వెంకట్రామ్‌నాయక్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీవిశ్వక్సేన ఆరాధనతో వైభవంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు ప్రారంభం

మేళ్లచెరువు మార్చి 29 ప్రభాతవార్త



స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవిశ్వక్సేన ఆరాధనతో 26వకళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి. గోపూజ, నవకలశ స్థాపనము, పుణ్యాహవచనము, రక్షా బంధనము, అంకురారోపణము, ధ్వజాదివాసము, అభిషేకములు, నిత్య పూర్ణాహుతి, సహస్రనామ అర్చనలు, పారాయణమలు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ, ఎరబెల్లి మురలీధర్‌రావు పటేల్, సుధాకర్‌రావు విజయలక్ష్మి, శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, ముడుంబై శ్రీమన్నారాయణచార్యులు, నర్సింహాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పరిశ్రమలోని అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ చిన జీయర్‌స్వామివారి శిష్యబృందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

మఠంపల్లి మార్చి 29 ప్రభాతవార్త

మండలవ్యాప్తంగా గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవ భక్తులు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలవ్యాప్తంగా ఉన్న చర్చిలలో ఉదయం నుండే ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. మండలకేంద్రంలోని శుభవార్త చర్చిలో విచారణ గురువులు మార్టిన్ పసల ఆధ్వర్యంలో గుడ్ ఫ్రైడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రైస్తవ భక్తులు చర్చి ప్రాంగణం నుండి మఠంపల్లి ప్రధాన రహదారి వరకు యేసుక్రీస్తు వేషధారణలో ఉన్న వ్యక్తి శిలువను మోస్తూ దేవాలయం వరకు భక్తి గీతాలను ఆలపిస్తూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం చర్చి ఆవరణలో యేసుక్రీస్తు శిలువ మోస్తూ 14 ఘట్టాల దృశ్యాలను కళ్లకు కట్టినట్లుగా భక్తులకు చూపించారు. రాష్ట్రంలో అతి పెద్ద 2వ చర్చిగా పేరుగాంచిన శుభవార్త చర్చికి గుడ్‌ఫ్రైడేను పురస్కరించుకొని వివిధ చర్చిల విచారణ గురువులు, మఠకన్యలు, క్రైస్తవ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఘనంగా విగ్రహాల ఊరేగింపు

త్రిపురారం,29మార్చి,ప్రభాతవార్త:



మండలంలోని రాజేంద్ర నగర్ గ్రామాలలో నూతనంగా నిర్మించిన యాదవుల ఆరాధ్యదైవం గంగా భవాని విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శ్రీశ్రీశ్రీ గంగా భవాని పోతురాజు విమాన విగ్రహాలను గ్రామాలలోని పురవీధుల్లో అంగరంగ వైభవంగా, కన్నుల పండుగగా అత్యంత భక్తి శ్రద్ధలతో సంప్రదాయబద్ధంగా ఆనంత ోత్సాహాల మధ్య ఊరేగి ంపుఊరేగింపు జలాధివాస కార్య క్రమాన్ని నిర్వహిం చారు.అనంతరం వేదశ్రీ కొంకపాక రాధాకృష్ణమూర్తి ఆధ్వర్యంలో వేద పండితుల వేద మంత్రోచ్ఛరణల మధ్య పుణ్య దంపతులు ఆలయ నిర్మాణదాత చెవుల రాముం ్యయాదవ్,జానకి,ఆలయ కమిటి చైర్మన్ బొల్లిగొర్ల సైదులు,లక్ష్మమ్మ, గుడిపాటి లచ్చయ్య,చంద్రమ్మ, రామాలయ దేవస్థాన కమిటి చైర్మన్ గుడిపాటి రవికుమార్,స్వప్న,గుడిపాటి వల రాజు,నాగమ్మ,మైలారుశెట్టి సైదయ్య ,వీరభద్రమ్మ, గుడిపాటి



చంద్రయ్య,పద్మ,గుడిపాటి వెంకన్న, శోభ,రావుల పుల్లయ్య సైదమ్మ తదితరులు పూజాది కార్యక్రమంలో పాల్గొని గణపతి పూజ ,పుణ్యవచనం,రక్షాబంధనం,దీక్షాధారణ,వాస్తు క్షేత్రపాలక నవగ్రహ చతుషష్టి యోగిని,ప్రధాన హోమాలు,తదితర కార్యక్రమాలు నిర్వహించారు.విగ్రహాలకు ధాన్యాదివాసం,పుష్పాధివాసం,షయ్యాధివాసం చేసిన అనంతరం నీరాజన మంత్ర పుష్పాలు,తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్య క్రమం లో మాజీ ఏఎంసి మర్ల చంద్రారెడ్డి, మైలారుశెట్టి సైద య్య,చెవుల రామ య్య యాదవ్,గుండ్లపల్లి వెంకట్‌రెడ్డి ,తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

## తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూర్, నాగారం

# భూ వివాదంలో శ్రీకాంత్ రాజు అరెస్ట్

తిరుమలగిరి, మార్చి 29, ప్రభాతవార్త:-



తిరుమలగిరి గ్రామ నివాసి వీరవెల్లి కృష్ణాంజలికి చెందిన మోత్కూర్ రోడ్డులో 20 గుంటల భూమిని 2022 సంవత్సరములో తిరువ ులగి రికి చెందిన ఇమ్మడి సోమ నర్స య్య తన అనుచరులతో దౌర్జన ్యంగా, చంపుతామని బెదిరించి రిజిస్ట్రేషన్ చేయించినందుకు శ్రీకాంత్ రాజును తన అనుచరున్ని శుక్రవారం అరెస్ట్ చేసామని ఎస్ఐ సత్యనారా యణ తెలిపారు. వారికున్న భూమిని బలవంతగా బెదిరించి రిజిస్ట్రేషన్ చేపించుకున్నారని ఫిర్యాదులో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేసి కేసుతో సంబంధం ఉన్న తాదోజు శ్రీకాంతా చారి అలియాస్ నాగరాజు పత్తెపురం విజయ్‌లను అరెస్ట్ చేసి సూర్యపేట కోర్టులో హాజరు పరిచమని తెలిపారు.

# ధూపహాడ్ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు

## ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ఫీవర్ సర్వే

పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో డెంగ్యూ కేసు నమోదు అయినట్లు ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రవంతి తెలిపారు. శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించినట్లు ఈ డెంగ్యూ కేసును సూర్యాపేట జిజిహెచ్ ఆసుపత్రి వైద్యులు పరీక్షలు నిర్వహించి నిర్ధారణ చేసినట్లు తెలిపారు.గ్రామంలో బ్లీచింగ్ పౌడర్ చల్లించి,వీధుల్లో స్ప్రే చేశారు. గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఎన్ అనంతలక్ష్మి,సిహెచ్ఒ సైదులు,హెచ్ఈవోలు చంద్రశేఖర్‌రాజు, శ్రీనివాసులు,



ఎంఎల్‌హెచ్ పి.రవీందర్,పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్,ఏఎన్ఎంలు సుజాత, నసీమా, ఆశాలు శారద,లక్ష్మి,సుజాత, ఇందిరా,సిబ్బంది కోటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# వరకట్న వేధింపులతో వివాహిత ఆత్మహత్య

పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:



అదనపు వరకట్న వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగులపాటి అన్నారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిండిపోలు ఆయోధ్య కుమార్తె చందనను(23) మిర్యాలగూడ వాస్తవ్యులు ఆనందం వేణుతో 2021 సంవత్సరంలో వివాహం జరిపి ంచారు. వేణు ఖమ్మం జిల్లాలోని రైల్వేలో ఉద్యోగం చేస్తున్నాడు.వీరికి 18 నెలల బాబు ఉన్నాడు.కాగా గత కొంత కాలంగా అదనపు వరకట్నం తేవాలని భర్త వేణు,అత్త విజయలక్ష్మి ఇబ్బందులు పెట్టడంతో ఇటీవల పుట్టింటికి వచ్చిన చందనను భర్త వేణు అక్కడికి కూడా వచ్చి వేధించడంతో తట్టుకోలేక రాత్రి వేళ అందరూ నిద్రించిన సమయంలో ఇంట్లో పై కప్పురాడ్‌కు చీరతో ఉరి వేసుకుని మృతి చెందింది. తెల్లవారుజామున 6:30కి తండ్రి వచ్చి చూసేసరికి అప్పటికే మృతి చెంది ఉండటంతో తండ్రి రోదనకు గురయ్యాడు.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.సంఘటనా స్థలాన్ని డిఎస్పీ రవి, సిఐ సురేందర్‌రెడ్డి,తహసీల్దార్ మహేందర్‌రెడ్డిలు సందర్శించి పరిశీలించారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## -రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్

మోత్కూర్ ప్రభాతవార్త:



ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించక పోవడంతో, దళారులకు ధాన్యాన్ని అమ్మి రైతులు నష్టపోతున్నారని, ధాన్యం కొనుగోళ్ళు వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన మోత్కూరులో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అరు కాలం కష్టపడి, పెట్టుబడి పెట్టి, భూగర్భ జలాలు అడుగంటి, నీటి ఎద్దడితో పంటలు ఎండిపోయాయని, దానికి తోడు వరి కోతలు ప్రారంభమైన, ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో, దళారులు రంగంలోకి దిగి, ప్రభుత్వ మద్దతు ధరకంటే, క్వింటాలుకు తరుగు కమిషన్ పేరుతో దాదాపు రూ.400 తగ్గించి రైతుల వద్ద కొనుగోళ్ళు చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే పంటలు ఎండిపోయి, నష్టపోయి రైతులు, అకాల వర్షాలు నష్టం కలిగిస్తాయని భయంతో దళారులకు అమ్ముతున్నారని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, గన్నిబ్యాగులు, లారీల కొరత లేకుండా, మిల్లు యాజమానుల నుండి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# తోపుచర్ల హరిజనవాడలో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

## -500 మందికి అన్నదానం చేసిన గద్దం బ్రదర్స్

మాడ్గులపల్లి ప్రభాతవార్త:

మండలంలోని తోపుచర్ల హరిజనవాడలో శ్రీరేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తోపుచర్ల మాజీ సర్పంచ్ గద్దం చంద్రశేఖర్ రెడ్డి తనయులు మాడ్గులపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దం వేణుగోపాల్ రెడ్డి, ప్రవస భారతీయుడు గద్దం పురుషోత్తం రెడ్డి బ్రదర్స్ ఆర్థిక సహకారంతో 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గద్దం వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. ధనలన్నింటిలోనూ అన్నదానం మహా గొప్పదానమని, శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఎంతో మందికి అన్నం పెట్టే గొప్ప భాగ్యం కల్పించిన ఎల్లమ్మ తల్లి చల్లని దీవెనలు మా గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని ఆకాంక్షించారు. భక్తి శ్రద్ధలతో శ్రీ రేణుక ఎల్లమ్మ విగ్రహప్రతిష్ట మహోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించిన నిర్వాహకులకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దామిడి గోపాలకృష్ణరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్, నాయకులు కట్టా శ్రీనివాస్ రెడ్డి, పాల్వాయి మహేష్, పాల్వాయి శ్రీను, వల్లపుదాసు శ్రీను, వల్లపు దాసు చంటి, వల్లపు





దాసు అశోక్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రబలగాల ఫ్లాగ్‌మార్చ్

పెన్‌పహాడ్,29మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామంలో ఓటు హక్కుపై అవగాహన కల్పిసూనత కేంద్ర బలగాలు పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ సురేందర్‌రెడ్డి ,ఎస్ఐ పెరిక రవీందర్‌లు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని,సైబర్ నేరాలకు పాల్పడకుండా ఉండాలని,యువత ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలని,మత్తు పానియాలకు లోనుకాకుండా ఉండాలని సూచించారు. అనంతరం కేంద్ర బలగాలు పోలీసులతో కవాతు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కంద్రబలగాలసిబ్బంది,పోలీస్ సిబ్బంది ,గ్రామ ప్రజలు దాచేపల్లి సుదాకర్, పాల్వాయి ప్రభాకర్, మామిడి చంద్రం గౌడ్,రణపంగ దుర్గయ్య,సత్యం, వెంకన్న, సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**మల్యాల, ప్రభాత వార్త:**
మల్యాల మండలంలోని సర్వాపూర్ గ్రామంలో శుక్రవారం మల్యాల సింగిల్ విండో ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అడాప్షన్ ఆఫీసర్ అశోక్, విండో కార్యదర్శి గోవర్ధన్, స్థానిక నాయకులు మిరియాల ఆనంద రెడ్డి, బేతెల్లి ఇంద్రసేనా రెడ్డి, సిబ్బంది సురేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



## వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మెటుపల్లి, మార్చి29, ప్రభాతవార్త:-**
మెటుపల్లి విశాల సహకార సంఘం ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం మెటుపల్లి మార్కెట్ యార్డులో ఆడిషనల్ కలెక్టర్ పి.రాంబాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం వరి యాసంగి పంట కొనుగోలు ధర ఏ గ్రేడ్ రూ.2203,సాధారణ రకం 2183 రూపాయలకు మద్దతు ధర ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు ధాన్యాన్ని దళారులకు అమ్ముకుండా ధాన్యం కొనుగోలు సెంటర్లో అమ్ముకాలు జరిపి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎం అతిరం డిసిపి. సత్యనారాయణ,ఏఎంసీ కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి, సీనియర్ ఇన్స్పెక్టర్ నిజాముద్దీన్, సెక్రటరీ తాళ్ల పెల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

**కమలాపూర్, ప్రభాత వార్త:**



కమలాపూర్ మండలం వంగపల్లి గ్రామంలో కిరాణం షాప్ తనిఖీ చేయగా అక్రమ మద్యం పట్టుకున్న కమలాపూర్ పోలీసులు. శుక్రవారం నమ్మదగిన సమాచారం మేరకు ఎస్ఐ వీరభద్రరావు, సిబ్బందితో కలిసి వంగపల్లి గ్రామంలోని పంజాల వెంకన్న తండ్రి శంకరయ్య షాపును తనిఖీ చేయగా 4870 రూపాయల విలువ గల మద్యం లభించింది. కాగా పోలీసులు పంజాల వెంకన్నను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. కమలాపూర్ మండల ప్రజలు ఎవరు కూడా అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహించకూడదని, ఒకవేళ అలాంటి చర్యకు పాల్పడితే చట్టపరంగా చర్య తీసుకోబడునని ఎస్ఐ వీరభద్ర రావు సూచించారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**
రోడ్డు ప్రమాద మరణాలు సంభవించకుండా అవసరమైన చోట హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని పటిష్టమైన రవాణా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు గొల్లపల్లి మండలంలో తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాలను గుర్తించి రోడ్డు ప్రమాదాల నివారణకు చిల్వాకోడూర్,శ్రీరాములపల్లి గ్రామ శివారులో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు ఎస్సై చిర్ర సతీష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్,కానిస్టేబుల్ వేణు,సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవం



**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 29 ప్రభాతవార్త**
తెలుగుదేశం పార్టీ 42 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం హుజూర్‌నగర్ పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ వ్యవస్థాకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలువేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. అనంతరం బిసి సెల్ జిల్లా అధ్యక్షులు బెల్లంకొండ రామజోగి, తెలంగాణ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్.కె.అలీలు మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి పోరాడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో గార్లపాటి శ్రీనివాస్, ఎలుక వెంకటేశ్వర్లు, అంజి, సత్యనారాయణచౌదరి, అయిల వెంకన్న, సురేష్, వెంకట్రామ్‌నాయక్, సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవిశ్వక్సేన ఆరాధనతో వైభవంగా శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు ప్రారంభం



**మేళ్లచెరువు మార్చి 29 ప్రభాతవార్త**
స్థానిక శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం శ్రీవిశ్వక్సేన ఆరాధనతో 26వకళ్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా ఆరంభమయ్యాయి. గోపూజ, నవకలశ స్నపనము, పుణ్యాహవచనము, రక్షా బంధనము, అంకురారోపణము, ధ్వజాదివాసము, అఖిషేకములు, నిత్య పూర్ణాహుతి, సహస్రనామ అర్చనలు, పారాయణములు, హారతులు, దైవనామస్మరణ భజనలు, గుడిసేవలు, పల్లకీసేవలు కన్నులపండువగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో రామానుజదాసులు డాక్టర్ జూపల్లి రామేశ్వరరావు శ్రీకుమారి, మునగాల రామమోహన్‌రావు అరుణ, ఎరబెల్లి మురళీధర్‌రావు పటేల్, సుధాకర్‌రావు విజయలక్ష్మి, శ్రీనివాసరావు, డాక్టర్ నాగేశ్వరరావు, జగన్నాధరావు, ముడుంబై శ్రీమన్నారాయణచార్యులు, నర్సింహాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, పరిశ్రమలోని అన్ని విభాగాల అధికారులు, శ్రీశ్రీశ్రీ చిన జీయర్‌స్వామివారి శిష్యబృందం, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం

**నూతనకల్,29మార్చి,ప్రభాతవార్త:**



వ్యక్తి కనిపించకుండా పోయిన సంఘటన మండల పరిధిలోని తాళ్ల సింగారం గ్రామంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం తాళ్ల సింగారం గ్రామానికి చెందిన పీసరి నాగయ్య (38)అనే వ్యక్తి ఈ నెల 5వ తేదీనుండి కనిపించడం లేదని, ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంటినుండి వెళ్లి తిరిగి రాలేదని,అతని మతిస్థిమితం సరిగ్గా లేదని అతని తల్లి వెంకటమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు.మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జుకూరి సైదులు తెలిపారు.వ్యక్తి వివరాలు తెలిసినవారు నూతనకల్ పోలీస్ స్టేషనకు ఫోన్ చేసి తెలిపి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## నిజాయతీని నిరూపించుకున్న హోంగార్డు శ్రీశైలం


**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :**



శుక్రవారం సిద్దిపేట నుండి శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనార్థమై వచ్చిన భక్తులు శ్రీనివాస్, లక్ష్మీ దంపతుల యొక్క బంగారు చెవి కమ్మలు బాక్స్‌లో భద్రపరచుకుని తమ వెంట ఉంచుకోగా అట్టి బాక్సు శ్రీ పాత లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకునే సమయంలో అట్టి బంగారు చెవి కమ్మలు ఉన్న బాక్స్ క్యూలైన్‌లో పడిపోయాయి. అక్కడే విధులు నిర్వహిస్తున్న హోంగార్డు శ్రీశైలం గమనించి వారి యొక్క వివరాలు సేకరించి, అట్టి బాక్సులో ఉన్న బంగారు చెవికమ్మలను దేవస్థాన ఆలయ అధికారుల సమక్షంలో అట్టి భక్తులకు అప్పగించారు.ఈ సందర్భంగా దేవస్థాన అధికారులు హోంగార్డ్ శ్రీశైలం తన నిజాయతీని చాటుకున్నాడని అభినందించారు.

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు వివాహ ఆహ్వాన పత్రిక అందజేసిన తిరుమలేష

**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర రజక సంఘం ప్రధాన



కార్యదర్శి సట్టు తిరుమలేశ కుమారుడు భరద్వాజ్ వివాహ ఆహ్వాన పత్రికను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు అందజేశారు. వచ్చే నెల మూడో తేదీన జనగామలో జరిగే వివాహానికి తప్పకుండా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు రాంజీ నాయక్, గణేష్ నాయక్, రాజాపేట మండల జర్నలిస్టుల ఫోరమ్ అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళ పట్టివేత

**వీణవంక, ప్రభాత వార్త:**
వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామానికి చెందిన ఎల్మాటి ఆదిరెడ్డి ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు శుక్రవారం ఎస్ఐ తోట తిరుపతి తన సిబ్బందితో పేకాట కేంద్రంపై దాడి చేసి ఆదిరెడ్డితో పాటు కామిడి ప్రభాకర్ రెడ్డి, రేకుల చంద్ర రెడ్డి, మాద నర్సింహ రెడ్డి, గాలి రాజిరెడ్డి, సింగరేణి లక్ష్మయ్య, బంద రవీందర్ రెడ్డి, మాద సంపత్ రెడ్డిలను అదుపులోకి తీసుకుని, వారి నుండి 11వేల 900 నగదును స్వాధీనం చేసుకున్నట్లు, పోలీసుల సమక్షంలో పంచనామా నిర్వహించి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ అండగా ఉంటుంది

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



ప్రభాతవార్త, సూర్యాపేట : తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామిక వేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని కావాల్సిన వసతులు కల్పించి మెరుగైన విద్యుత్ సరఫరా చేసి పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట మండలం గాంధీనగర్‌లో కే.వీ.ఆర్ స్ట్రీల్ ఇండస్ట్రీని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. సూర్యాపేట పరిశ్రమల ఏర్పాటుకు యువ పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలన్నారు. పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. అదేవిధంగా కే.వీ.రామారావు సంస్మరణార్థం ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి సరఫరా పథకాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి రామిరెడ్డి దామోదర్‌రెడ్డి, యువ పారిశ్రామిక వేత్త కంకణాల వెంకటపద్మజ, కేవీఆర్ స్ట్రీల్ ఇండస్ట్రీ ఎండీ కంకణాల శ్రీహర్ష, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో గుడ్ ఫ్రైడే వేడుకలు




**ఉమ్మడి నల్గొండ జిల్లాలో సిలువ మార్గం నిర్వహించిన క్రైస్తవులు**

**ప్రతి ఒక్కరూ కరుణామయుని మార్గంలో నడవాలి**

**ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం**

**క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు**

ప్రభాతవార్త, సూర్యాపేట : ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను క్రైస్తవులు అత్యంత ఘనంగా





భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ, పట్టణ పురవీధుల్లో సిలువ మార్గాన్ని నిర్వహిస్తూ గుడ్ ఫ్రైడే ప్రాధాన్యతను తెలియజేశారు. గ్రామాలు, పట్టణాల్లో చర్చిలను ఆకర్షణీయంగా అలంకరించారు. విద్యుత్ దీపాల కాంతులలో చర్చిలను ఉంచారు. క్రైస్తవులు పెద్ద ఎత్తున చర్చిలలో ప్రార్ధనలు నిర్వహించారు. పాస్టర్‌లు గుడ్ ఫ్రైడే వేడుకల ప్రాధాన్యతను తెలియజేశారు. యేసు క్రీస్తు సిలువ అయిన రోజును గుడ్ ఫ్రైడే వేడుకలుగా జరుపుకుంటారని పాస్టర్‌లు తెలియజేశారు. ప్రభుత్వం సెలవు ప్రకటించిన నేపథ్యంలో సుదూర ప్రాంతాలలో ఉంటున్న క్రైస్తవులంతా స్వగ్రామాలకు చేరుకుని కుటుంబసభ్యులు బంధువులు మిత్రుల నడుమ గుడ్ ఫ్రైడే వేడుకలలో పాల్గొని యేసు క్రీస్తు కృపకు పాత్రులయ్యారు. ప్రతి ఒక్కరూ కరుణామయుని మార్గంలో నడవాలని పాస్టర్‌లు సూచించారు. సూర్యాపేట నల్గొండ, యాదాద్రి భువనగిరి జిల్లాతోని ఆయా గ్రామాలలో గుడ్ ఫ్రైడే వేడుకల సంబురాలు అంబురాన్ని అంటాయి. సూర్యాపేటలోని నిర్మాల మాతా దేవాలయం వద్ద క్రైస్తవులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. యేసు ప్రభువును సిలువ రోజు, గుడ్ ఫ్రైడే పవిత్రతను వివరిస్తూ సూర్యాపేట రోమన్ క్యాతలిక్ విచారణ గురువు ఫాదర్ అసలు మరియన్న పరుశుద్ధ సిలువ మార్గాన్ని ప్రారంభించారు. ప్రపంచ మానవాళి పాపముల మన్నింపు కొరకై యేస్తుక్రీస్తు సిలువ మరణం హా ం దా ం ని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ యేసు ( వ బ. ం వ ) చూపించిన ప్రేమ, దయ, కరుణ, జాలి మార్గంలో నడవాలని అన్నారు. శ్రమ దినాలలో ప్రభువు అనుసరించిన మార్గంలో ప్రయాణిస్తే జీవితం సన్మార్గంలో నడుస్తుందని పాస్టర్‌లు సూచించారు. నిర్మల చర్చిం నుంచి అంబేద్కర్ విగ్రహం, శంకర్‌విలాస్ సెంటర్, తెలంగాణ తల్లి విగ్రహం కొత్త బస్టాండ్ మీదుగా నిర్మల ఆసుపత్రి వరకు సిలువ మార్గం కార్యక్రమం నిర్వహించారు. సిలువ వద్ద ముద్దు కార్యక్రమం చేపట్టారు. సూర్యాపేటలోని బెతస్థ మినిస్ట్రీట్ ప్రార్ధన మందిరంలో ఘనంగా గుడ్‌ఫ్రైడే వేడుకలు జరిగాయి. బిషప్ దుర్గం ప్రభాకర్, కరుణశ్రీలు, గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 90 శాతం ప్రజలు ఆరాధిస్తున్న దేవుడు యేస్తు క్రీస్తు. శిలువలో ప్రేమను గురించి ప్రపంచానికి తెలియజేశారని పేర్కొన్నారు. కల్వరికొండ వద్ద ఆయన మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తు చేసుకుని క్రైస్తవ మత విశ్వసులకు ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అని ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన



మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారాన్ని ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తు మానవాళి పాపములు క్షమించేందుకై తనకు తాను సిలువ మరణం కోసం తన ప్రాణాన్ని అర్పించుకున్నాడని పేర్కొన్నారు. తరుచుగా పాసోవర్‌పై యోదుల అభిప్రాయంతో సరిగ్గా సరితూగుతుందని, దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే, గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలుస్తారని పేర్కొన్నారు. సిలువ అయిన మూడువ రోజు సమాధి నుంచి యేసుక్రీస్తు లేచాడని ఆ రోజు ఈ ఈస్టర్ వేడుకలు జరుపుకుంటారు. పొరుగు వారిని ప్రేమించాలని, తప్పులను క్షమించాలంటూ భూమిపై జీవించిన రోజుల్లో భోధనలు చేశారని పేర్కొన్నారు. అదేవిధంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మఠంపల్లి మండల కేంద్రంలో శుభవార్త చర్చిలో గుడ్‌ఫ్రైడే ఘనంగా జరిగాయి. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో చర్చికి తరలి వచ్చి ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. మార్టిన్ పత్ల క్రైస్తవులకు గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపి ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు. ఈ సందర్భంగా కేక్‌లను కట్ చేశారు. స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర మంత్రులు నలమద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నలమద పద్మావతిరెడ్డి, సామేలు, గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు క్రైస్తవులకు గుడ్‌ఫ్రైడే శుభాకాంక్షలు తెలిపారు.

# ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

ప్రభాతవార్త సూర్యాపేట: లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ఎన్నికల విధులలో ఉద్యోగులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. తుంగతుర్తి, కోదడ నియోజకవరగనంలోని ఎస్ఎస్‌టీ అధికారులు విధులలో నిర్లక్ష్యం వహించినందుకు గాను పది మంది అధికారులకు మెమోలు జారీ చేయనైనదని, జిల్లా కలెక్టర్ నిర్వహించిన వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారుల 13 మంది పాల్గొనక పోవడం వలన వారికి హెచ్చరిక మెమోలు జారీ చేయనైనదని కలెక్టర్ తెలిపారు. అదేవిదంగా కోదాడ నియోజకవర్గంలో నలుగురు, తుంగతుర్తి నియోజకవర్గంలో ఆరుగురు ఎస్ఎస్‌టీ టీం అధికారులు సరైన రీతిలో విధులు నిర్వహించకపోవడంపై, విధులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎన్నికల నిబంధనల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తూ మెమోలు జారీ చేయడం జరిగిందని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ ఓటు సద్వినియోగనికి స్పెషల్ క్యాజువల్ లివ్ మంజూరు

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్



ప్రభాతవార్త సూర్యాపేట: లోక్ సభ ఎన్నికలు 2024 నేపధ్యంలో భారత ఎన్నికల సూంఘం సూచనల ప్రకారం ఎన్నికల విధులలో పాల్గొనే ఉద్యోగులు ఓటర్ ఫె సి లి టే ష న్ సెంటర్ (వీఎఫ్ సీ) లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయాటానికి స్పెషల్ క్యాజువల్ లీవ్ మంజూరు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# "మద్యం దుకాణాల సిండికేట్స్‌తో రోడ్డు ప్రమాదాలకు గురవుతున్న మద్యం ప్రియులు"

మర్రిగూడ, 29మార్చి, ప్రభాతవార్త:




మద్యం దుకాణాల సిండికేట్స్ వల్ల మర్రిగూడ మండలంలో మద్యం ప్రియులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మునుగోడు నియోజకవర్గ శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చొరవతో గ్రామాలలో " బెల్ట్ " తీశారు. మండల కేంద్రానికి 15నుండి 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న మద్యం ప్రియులు మండల కేంద్రంలో వైన్‌షాపుల వద్ద సేవించి తిరుగు ప్రయాణంలో ప్రమాదఘంటికలకలను ఎదుర్కొంటున్న సంఘటనలు మర్రిగూడ పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు అయిన సంఘటనలు మండల ప్రజలకు తెలిసిన విషయమే. ఇట్టి విషయాలను నాంపల్లి ఎక్సైజ్ అధికారులకు తెలిసి కూడా చోద్యం చూస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో బెల్టుషాపులు ఆయా గ్రామాలలో ఉన్నందున మందుబాబులు అక్కడనే వేచి చూసేవారు. అయితే ఇటీవల బెల్టు షాపులను మూసివేయడంతో మండల కేంద్రానికి బైకులపై వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదాలు ఎదుర్కొంటున్న సంఘటనలు కోకొల్లలలు. మర్రిగూడ మండల కేంద్రంలో ఒకే చోట శ్రీ సాయి వైన్స్ చౌగోని యాదగిరి, ప్రసాద్ వైన్స్ వీరబోయిన రాధ, శ్రీలక్ష్మి దుర్గ వైన్‌స చింతపల్లి రామకృష్ణ సిండికేట్స్‌గా వ్యవహరించడం తగదని వెంటనే పోలీస్ అధికారులు, నాంపల్లి ఎక్సైజ్ అధికారలు అక్కడి నుంచి మండలంలో శివన్న గూడ ,లెంకలపల్లి ,మర్రిగూడ ప్రాంతాలకు తరలింపచేసి మందుబాబులను రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉందని, తక్షణం చర్యల కోసం విచారణ చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.